

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 398 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 21 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## నేను మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేను

- జమ్ము సీఎం ఒమర్ అబ్దుల్లా అసహనం
- పరుష పదజాలం ఉపయోగించినందుకు ఎక్స్‌క్యూజ్ చేయాలని,
- జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానం దాదాపు మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు


2



## ఆయనకు అప్పీల్ చేసుకునే హక్కు లేదు

- 2019 జూన్‌లో ఐసీజే భారత్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తూ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలి
- ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలి
- 2023 మేలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి.

2



## పదో తరగతి విద్యార్థి పాట్లు

- నా ప్రేమ మీ చేతిలో ఉంది..
- మీరు పాస్ చేయకపోతే అంతేసంగతి..
- నన్ను పాస్ చేయకపోతే.. మా అమ్మానాన్న నన్ను కాలేజీకి పంపించరు

2

# రోజుకో మలుపుతో స్థానిక ఎన్నిక

- బీఆర్ఎస్.. రాం రాం!
- మరి కాంగ్రెస్ వైఖరేమిటో?
- ఎంఐఎంకు గెలిచేంత ఓటర్ల సంఖ్య
- బలం లేకున్నా బీజేపీ ధీమా
- రసకందాయంలో 'స్థానిక' సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక

హైదరాబాద్

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక రసకందాయంగా మారనుంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఎన్నిక జరగనుంది. తగిన బలం లేకపోయినప్పటికీ, బీజేపీ తమ అభ్యర్థిని బరిలో దింపడంతో పోలింగ్ అనివార్యంగా మారింది. కార్పొరేటర్లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓటర్లుగా ఉన్న ఈ ఎన్నికకు తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తమ అభ్యర్థులను పోటీకి దింపలేదు. కాంగ్రెస్‌కు సంబంధించి ఎంఐఎంకు స్నేహహస్తం కోసమే పోటీకి దింపలేదని కూడా ప్రచారంలో ఉంది. అందుకు బలమైన కారణాలే ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలో - మిగతా3లో



## అమెరికాలో భారతీయులకు కొత్త టెన్షన్

- సంచలనంగా మారిన నివేదిక!
- అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవే
- ఇక, భారతీయుల దుస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది
- భారతీయుల వీసాలే ఎక్కువ సంఖ్యలో రద్దు అవుతున్నాయి
- అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారు



## జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

- వరద బీభత్సంతో భయానక వాతావరణం
- రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వాన
- వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతి
- ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం
- విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది
- కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి
- పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు

హైదరాబాద్

రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు.. తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్ర నగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు చేరారు. వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు. - మిగతా3లో

## నితీష్‌ది కుర్చీల గోల.. వారిది అవకాశవాద కూటమి



- నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారు
- ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు
- ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు.
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# తెలంగాణలో కొలువుల జాతర

రేవంత్ ప్రభుత్వం కీలక ప్రకటన

త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి సాధ్యమైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ

ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు స్పష్టం



హైదరాబాద్

ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు త్వరలోనే నోటిఫికేషన్ విడదల చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి సాధ్యమైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం - మిగతా3లో

# ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది




- దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు
- అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోంది
- కంపెనీ సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర
- దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

కంపెనీల సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపు రేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోందన్నారు. నగరంలో ఖైరతాబాద్ లోని ఆనంద్ నగర్ కాలనీలో ఐసీఎస్ఐ(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా)హైదరాబాద్ చాప్టర్ నూతన భవానికి భూమి పూజ చేసిన కిషన్‌రెడ్డి అనంతరం మాట్లాడారు. హైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది. కంపెనీ సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందుకే మన దేశం గ్లోబల్ - మిగతా3లో

# ఆయనకు అప్పీల్ చేసుకునే హక్కు లేదు : పాకిస్థాన్

గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటూ పాకిస్థాన్ జైల్లో మగ్గుతున్న భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌కు అనుకూలంగా 2019లో అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో ఓ లొసుగును పాకిస్థాన్ వాడుకుంటోంది. ఆ తీర్పులో అంతర్జాతీయ న్యాయస్థానం సూచించినట్లుగా అతడికి అప్పీల్ చేసుకునే హక్కు ఇవ్వలేదని అంటోంది. 2019 జూన్‌లో ఐసీజే భారత్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తూ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలని తేల్చిచెప్పింది. ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలని పాకిస్థాన్‌ను కోరింది. అప్పటివరకు ఉరిశిక్ష అమలు చేయొద్దని ఆదేశించింది. ఇదిలావుంటే 2023 మేలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి. దీనిని సవాలు చేస్తూ ఆ దేశ సుప్రీంకోర్టులో దాఖలైన కేసుపై ఇటీవల విచారణ జరిగింది. దోషుల తరఫు న్యాయవాది సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు వాదనలు వినిపిస్తూ జాదవ్ కేసు గురించి



ప్రస్తావించారు. గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత పౌరుడు జాదవ్‌కు ఉన్న అప్పీలు హక్కు అల్లర్ల కేసుల్లో దోషులుగా తేలిన పాకిస్థాన్ పౌరులకు ఇవ్వలేదని అన్నారు. దీనిపై పాకిస్తాన్ రక్షణ మంత్రిత్వ శాఖ న్యాయవాది స్పందిస్తూ.. అప్పట్లో దేశ న్యాయవ్యవస్థలో ఉన్న లోపాన్ని గుర్తించి అంతర్జాతీయ న్యాయస్థానం జాదవ్‌కు కాన్సులర్‌తో మాట్లాడేందుకు అనుమతిస్తూ ఆ తీర్పును ఇచ్చిందని తెలిపింది. ఆ తీర్పు తర్వాత వియన్నా ఒప్పందానికి అనుకూలంగా చట్టాల్లో మార్పులు చేసినట్లు వెల్లడించింది. ఇది పునఃసమీక్షకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని చెప్పింది. ఇక 2023 అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న పౌరులు ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేసుకునే హక్కును కల్పించే అంశంపై అటార్నీ జనరల్ మన్సూర్ ఉస్మాన్ అవాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారని, దీనికి రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరినట్లు కోర్టు పేర్కొంది.

నావికాదళంలో విధులు నిర్వర్తించి కొంత కాలానికి పదవీ విరమణ చేసిన కుల్‌భూషణ్ జాదవ్ ఇరాన్‌లోని చాబహార్‌లో వ్యాపారం చేసేవారు. 2016లో ఇరాన్‌లో పాకిస్థాన్ ఏజెంట్లు ఆయనను అపహరించారు. ఆ తర్వాత బలూచిస్థాన్‌లోకి ఆయనను తీసుకొచ్చి అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. 2017 ఏప్రిల్‌లో గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్ మిలిటరీ కోర్టు ఆయనకు మరణశిక్ష విధించింది. ఈ అంశంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌లో ఉంటున్న జాదవ్‌ను పాక్ అపహరించిందని ఆరోపించింది. జాదవ్ మరణశిక్షను సవాల్? చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 2019లో దీనిపై దర్యాప్తు చేసిన ఐసీజే.. జాదవ్ భారత అధికారులతో మాట్లాడేందుకు వీలు కల్పించింది.

# జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందగా.. సుమారు 100 మందిని సహాయక బృందాలు కాపాడాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. బాగ్నా గ్రామంలో ఇల్లు కూలిపోవడంతో ముగ్గురు మరణించారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాంబన్ కుల్బీర్ సింగ్ ధృవీకరించారు. మృతులను మొహమ్మద్ అకిబ్ (14), మొహమ్మద్ సాకిబ్ (9), మోహన్ సింగ్ (75) గా గుర్తించారు. వీరందరూ బాగ్నా పంచాయతీ నివాసితులు.

మరోవైపు.. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. సుమారు 100మందిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూలో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమైన గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది.



ఇదిలా ఉండగా.. భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. రాంబన్‌లో కొండ చరియలు విరిగిపడడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇక, జిల్లా అంతటా రెండు హోటళ్ళు, అనేక దుకాణాలు, నివాస నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రహదారులన్నీ బురదతో నిండిపోయాయి. మహిళలు, పిల్లలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నితీష్‌ది కుర్చీల గోల.. వారిది అవకాశవాద కూటమి

**బక్సర్:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్రంలో జేడీయూ–బీజేపీ కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ఖర్గే ఆదివారంనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీష్ కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు)కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు" అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ, అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంటు సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్



బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోదీ, బీజేపీ నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

**మోదీ ఇస్తామన్న ఆర్థిక ప్యాకేజీ ఏమైంది?**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడాది క్రితం ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఖర్గే నిలదీశారు. "2015 ఆగస్టు 15న బీహార్‌కు రూ.1.25 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. ఆ సంగతేమిటని నితీష్ కుమార్‌ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు" అని ఖర్గే విమర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సభికులకు చూపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి ప్రజలు ఓటు వేయాలని కోరుతూ ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.

**నేషనల్ హెరాల్డ్ కేసుపై..**

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల ఛార్జిషీటు నమోదు చేయడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా టార్గెట్ చేసేందుకే ఇలా చేశారని, తమ నాయకులు వీటికి బెదిరిపోరని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, మెరుగైన సమాజం కోసం వారెప్పుడూ ఆలోచించరని, కులం, మతం పేరుతో సమాజాన్ని విడగొట్టాలని చూస్తాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లును ఆమోదించడం వెనుక మతపరమైన విభజనలు సృష్టించే కుట్ర ఉందని ఖర్గే ఆరోపించారు.

# అమెరికాలో భారతీయులకు కొత్త టెన్షన్

అగ్రరాజ్యం అమెరికా అంటేనే విదేశీయులకు భయం పుడుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక, భారతీయుల దుస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది. భారతీయుల వీసాలే ఎక్కువ సంఖ్యలో రద్దు అవుతున్నాయి. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని తేలింది. వీసా రద్దు అంటూ భారతీయులకు మెయిల్స్ వస్తున్నాయి. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, విద్యార్థులు అక్కడే చదువుకున్నారు. చాలా ఏళ్లుగా అమెరికాలోనే ఓపీటీపై ఉద్యోగాలు చేస్తున్నారు. ఓపీటీ అంటే ఆప్షనల్ ప్రాక్టీకల్ ట్రెయినింగ్. దీని ప్రకారం అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగం చేయవచ్చు. ఇలా ఉద్యోగం చేస్తున్న వారి వీసాలే ఇప్పుడు అమెరికాలో ఎక్కువగా రద్దు అవుతున్నాయి. అయితే, ఈ వీసాల రద్దుకు మాత్రం కారణాలు స్పష్టం చెప్పడం లేదు. ఒక్క మెయిల్‌తో వీసాలను రద్దు చేస్తున్నారు. దీంతో, భారతీయులు గందరగోళం నెలకొంది. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈ విషయంపై భారత విదేశాంగ




శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. ఇక, చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే.

## పాకిస్థాన్‌లో హిందూ మంత్రిపై దాడి.. ప్రజాప్రతినిధులపై దాడులు సరికాదన్న ప్రధాని



పాకిస్థాన్ లోని సింధ్‌కు చెందిన ముస్లిం లీగ్–నవాజ్ శాసనసభ్యుడు, మత వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఖేల్ దాస్ కోహిస్తానీపై దాడి జరిగింది. ఈ విషయంపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ప్రజా ప్రతినిధులపై దాడులు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై తాను కోహిస్తానీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా సైతం ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని, దాడిలో పాల్గొన్న దుండగులను వెంటనే అరెస్టు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అసలేం జరిగిందంటే.. హిందూ నేత అయిన ఖేల్ దాస్ కోహిస్తానీ పాకిస్థాన్ ముస్లిం లీగ్–నవాజ్ శాసనసభ్యుడిగా, మత వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు. సింధ్ రాష్ట్రంలో నిర్మించనున్న నూతన కాలువలకు ఇటీవల ఆయన ప్రణాళికను రూపొందించారు. అయితే దీనివల్ల తమకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. శనివారం ఆయన సింధ్‌లోని తట్టా జిల్లా గుండా వెళ్తుండగా నిరసనకారులు సమాఖ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన కాన్వాయ్‌పై కర్రలు, టమాటలు, బంగాళాదుంపలతో దాడి చేశారు. అయితే ఈ దాడిలో కోహిస్తానీకి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.


## నేను మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేను..




**న్యూఢిల్లీ:** బ్లడీ షిట్ షో అంటూ ఢిల్లీ విమానాశ్రయ సేవలపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసహనం వ్యక్తం చేశారు. పరుష పదజాలం ఉపయోగించినందుకు ఎక్స్‌క్యూజ్ చేయాలని, ప్రస్తుతం మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేనంటూ తనకు కలిగిన అసౌకర్యంపై ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇంతకూ ఏం జరిగిందంటే.. శనివారం రాత్రి సీఎం ఒమర్ అబ్దుల్లా ఇండిగో విమానంలో జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడం, విమానాశ్రయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆ విమానాన్ని దారిమళ్లించారు. మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం.. రాత్రి ఒంటి గంట సమయంలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో దిగింది. మరో రెండు గంటల తర్వాత అంటే ఆదివారం తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నారు. అయితే విమానం ఆలస్యం కావడంపై ఒమర్ అబ్దుల్లా ఫైర్ అయ్యారు. ఢిల్లీ విమానాశ్రయం బ్లడీ షిట్ అంటూ పరుష పదజాలంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానం దాదాపు మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఢిల్లీ విమానాశ్రయంలో దిగాల్సిన విమానం.. జైపూర్‌లో ల్యాండ్ అయింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నేను విమానం మెట్లపై నిలుచుని మాట్లాడుతున్నా. స్వచ్ఛమైన గాలిని పొందుతున్నా. ఇక్కడి నుంచి ఎప్పుడు బయలుదేరుతామో నాకు తెలియదు. అంటూ ట్వీట్ చేశారు. తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నట్లు మరోసారి ఎక్స్‌లో పోస్టుచేశారు. కాగా, గత వారం రోజులుగా ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమాన సర్వీసులను దారిమళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతికూల వాతావరణం కారణంగా సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయంటూ ఢిల్లీ విమానాశ్రయం ఆదివారం ఉదయం ప్రయాణికులకు ఓ సలహా జారీ చేసింది. సర్వీసుల షెడ్యూల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది.

## పదో తరగతి విద్యార్థి పాట్లు

**బెంగళూరు:** పరీక్షల్లో పాసయ్యేందుకు విద్యార్థులు నానా తంటాలు పడుతుంటారు. కొందరు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణులవుతారు. మరికొందరు ఏమీ చదవకుండానే పరీక్ష హాల్‌కు వెళ్లి.. సినిమా స్టోరీలు, ప్రేమ కథలు, తోచిందేదో రాసి ఆన్సర్ షీట్లను నింపేస్తారు. బరువు చూసైనా పాస్ మార్కులు



వేస్తారేమోనని!. ఇక మరికొందరైతే తమది ఖాళీ బుర్ర.. ఎలాగైనా ఈ గండం నుంచి బయట పడేయాలని, మీకు ఎప్పుడూ రుణపడి ఉంటానని పరీక్ష పేపర్లు దిద్దేవారిని వేడుకుంటారు. ఇంకొందరైతే ఆన్సర్ షీట్లలో డబ్బులు పెట్టి.. తమను పాస్ చేయాలని బతిమిలాడుతూ ఉంటారు. అయితే ఇక్కడ ఓ విద్యార్థి మాత్రం.. తన ప్రేమ భవితవ్యం మీ చేతిలోనే ఉంది.. పరీక్షలో పాస్ చేసి నా లవ్‌ను గెలిపించండి అంటూ పరీక్ష పేపర్‌లో రాసి బతిలాడుకున్నాడు. ఈ ఘటన కర్ణాటకలోని బెళగావి జిల్లా చిక్కోడిలో జరిగింది. కర్ణాటకలో ఇటీవలే సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ అదేనండి పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఉపాధ్యాయులు పేపర్లు దిద్దుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆన్సర్ షీట్ దిద్దుతుండగా.. రూ.500 నోటు కనిపించింది. అందులో దయచేసి నన్ను పాస్ చేయండి. నా ప్రేమ ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. నేను పరీక్షలో పాస్ అయితేనే.. ప్రేమలో కూడా పాస్ అవుతాను. మీరు నన్ను పాస్ చేస్తే డబ్బులు ఇస్తాను. నన్ను పాస్ చేయకపోతే.. మా అమ్మానాన్న నన్ను కాలేజీకి పంపించరు అని విద్యార్థి అని రాసుకొచ్చాడు. అది చూసిన టీచర్ ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు ' పిల్లాడికి ఎంత కష్టం వచ్చింది'..' పాస్ చేసేయండి సార్.. పాస్ చేసేయండి'.. ' ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఆ విద్యార్థితో పాటు చాలా మంది కూడా ఆన్సర్ షీటులో డబ్బులు పెట్టి.. పాస్ చేయమంటూ బతిమలాడటం గమనార్హం.

# ఏఐపై వ్యతిరేకతను వీడండి.. బాధ్యతగా వాడండి.. సింగరేణి సీఎండీ సూచన

జీవితంలోని అన్ని అంశాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావితం చేస్తోందని సింగరేణి కాలరీస్ కంపెనీ సీఎండీ ఎన్. బలరాం అన్నారు. ఈ సాంకేతిక విపల్వం పట్ల వ్యతిరేక ధోరణి మాని దాన్ని సమర్థంగా, బాధ్యతతో వినియోగించుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ ప్రజా సంబంధాల దినోత్సవాలకు బలరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "ఏఐ కొత్త విషయం కాదు. ఇది ఎప్పటినుంచో ప్రభావం చూపుతూ ఉంది. మానవాళి మనుగడ దీనిమీద ఆధారపడి ఉందని అనడం అతిశయోక్తి కాదు" అని ఆయన చెప్పారు. తాను సారథ్యం వహిస్తున్న సింగరేణి సంస్థలో కూడా కాలానుగుణంగా టెక్నాలజీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు అయన చెప్పారు. కార్మికులు, అధికారుల సమన్వయంతో సింగరేణిలో ప్రవేశపెట్టిన వినూత్న పథకాలను ఆయన విశదీకరించారు. మహీంద్రా యూనివర్సిటీ డిజిటల్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ స్కూల్ ప్రొఫెసర్ శశిధర్ నంజుండయ్య కీలకోపన్యాసం చేస్తూ.. వృత్తినిపుణులు ఏఐని ప్రభావశీలంగా ఎలా వాడుకోవచ్చో విశదీకరించారు. సమాచార ప్రసారంలో టెక్నాలజీ పాత్ర అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో నైతికతకు పెద్ద పీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పీఆర్ఎస్ఐ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు కృష్ణ




బాజీ తన 40 ఏళ్ల కెరీర్‌లో పీఆర్ ను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎలా ప్రభావితం చేసిందో వివరించారు. ఈ సందర్భంగా పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ పంపిన సందేశాన్ని నేషనల్ కమిటీ సభ్యుడు మోహన్ రావు చదివి వినిపించారు. పీఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్, ఎం ఎన్ ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ (కొలాబరేషన్స్) మరియు ప్రొఫెసర్ (కమ్యూనికేషన్స్) డాక్టర్ ఎస్ రాము మాట్లాడుతూ.. ఏ ఐ టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకోవడం ఎలాగో విద్యార్థులకు బోధించాలని సూచించారు.

# 'తెలంగాణలో జనజాతర.. ఇది మన జాతర'

**ఖమ్మం:** వచ్చేవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభతో తెలంగాణలో ఒక ఉత్సవ వాతావరణం నెలకొందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఖమ్మంలో మాట్లాడిన కవిత.. తెలంగాణలో జన జాతర, ఇది మన జాతర అని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నారని, కానీ ధాన్యం తడిసిపోతే కనీసం పట్టించుకోలేదన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది రైతులు కన్నీళ్లు కారుస్తున్నారు. కనీసం రైతుల కష్టాల మీద ఒక్క రివ్యూ కూడా చేయటం లేదు. రైతుల కష్టాల మీద ఈ ప్రభుత్వం కనీసం ఒక మాట కూడా మాట్లాడలేదు. ముఖ్యమంత్రి తర్వాత అంత స్థాయిలో ఉన్న ఉప ముఖ్యమంత్రి ఈ జిల్లాతోనే ఉన్నారు. డిప్యూటీ సీఎం అంటే ఎంత బాధ్యత .. ఆలోచన ఉండాలి...? , ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చలాయించుకుంటున్నారు .. తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవట్లేదు. ఖమ్మం జిల్లా అంటే కమ్యూనిస్టుల జిల్లా అని పేరు ఉంది. ప్రశ్నించే కమ్యూనిస్టు కూడా ప్రశ్నించకపోవడంతో కమ్యూనిజం మీద నమ్మకం సన్నగిల్లింది. ఖమ్మం జిల్లాలో ఉన్న కమ్యూనిస్టు పెద్దలు



ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం వల్లే ప్రశ్నించడం లేదా.?. తెలంగాణ ఏర్పడిన 9 /10 నెలల్లోనే ఇదే జిల్లాలో భక్త రామదాసు ప్రాజెక్టు కట్టించి 60,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. ప్రభుత్వం ఏర్పడి 15/ 16 నెలలు అయింది . ఒక కొత్త పథకం లేదు. కొత్త ప్రాజెక్టు లేదు. ముఖ్యమంత్రి గారి పాలన గురించి, మాటల గురించి చెప్పనవసరంలేదు. నేను ఖమ్మం రాగానే ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన బాధను వ్యక్తం చేశాడు. గ్రామ శాఖ పదవికి రాజీనామా చేశారని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి జపాన్ పర్యటన చేస్తున్నారు తప్ప .. వాన పడి రాష్ట్ర రైతుల అవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి గారు కనీసం స్పందించలేదు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ. 20,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా . ప్రభుత్వం తక్షణం నష్ట పరిహారం చెల్లించాలి . అధికారులను అప్రమత్తం చేయాలి. రాష్ట్రంలో పరిపాలన పడకేసింది. మంత్రులు ములుగు పర్యటనకు పోతే.. ఆసుపత్రిలో దుస్థితి వల్ల చనిపోయిన పసిపాపను చూపించారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన ఏ ఒక్క పని అమలు చేయలేదు. రైతు రుణమాఫీ సంపూర్ణం చేశామని ఘోరమైన అబద్ధాలు చెబుతున్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న రైతుభరోసా పథకం ఏది..?? , కేసీఆర్ ఇచ్చిన ప్రతీ మాటను నెరవేర్చారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మన్ననలు కోల్పోయింది. ఈ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ప్రతినిధులను ప్రజలు ఎక్కడికి నిలదీయాలి. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ ను ఎంకరేజ్ చేయండి. ఏప్రిల్ 27న టిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.. బలమైన నాయకత్వం ఉన్న ఖమ్మం జిల్లా నుంచి ప్రజానికం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వానిస్తున్న' అని కవిత విజ్ఞప్తిచేశారు. .

# ట్రిపుల్‌ఆర్ భూసేకరణలో ట్రబుల్!

**పరిహారం పెంచితేనే భూములు ఇస్తామంటున్న రైతులు**
**ఎకరం ధర రూ.50 లక్షలుంటే, రూ.12లక్షల పరిహారమా?**
**బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం చెల్లించాలని డిమాండ్**
**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రైతులు, స్టే విధించిన కోర్టు**
**ప్రభుత్వమే చొరవ చూపాలని ఎన్‌హెచ్ఏఐ సూచన**

**హైదరాబాద్ :** రీజినల్ రింగ్‌రోడ్డు(ట్రిపుల్‌ఆర్) ఉత్తరభాగం భూసేకరణలో ప్రతిష్టంభన నెలకున్నది. ప్రభుత్వం ఎకరాకు రూ. 12-15లక్షలు మాత్రమే పరిహారం ఆఫర్ చేస్తుండగా, బహిరంగ మార్కెట్ ధర చెల్లిస్తేనే భూములిస్తామని రైతులు స్పష్టంచేస్తున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ చేపట్టినందున రాష్ట్ర సర్కారు చొరవ తీసుకోవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కోరుతున్నది. సుమారు 162 కిలోమీటర్లమేర ఏర్పాటు చేయనున్న ట్రిపుల్‌ఆర్ ఉత్తరభాగం కోసం 1,950 హెక్టార్ల భూములు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. భూములు, ఇతర ఆస్తులు కోల్పోయేవారికి రూ.5,100 కోట్ల పరిహారం అందించాల్సి ఉంటుందని గుర్తించింది. దాదాపు 85 శాతం భూసేకరణ పూర్తయింది. పరిహారం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.2,550 కోట్లు చెల్లించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.1,250 కోట్లు మాత్రమే కేటాయించింది.

**పరిహారంపై తగ్గేదే లేదు!**

ట్రిపుల్‌ఆర్ ఉత్తరభాగంలో భూములు కోల్పోతున్న రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభు త్వం మాత్రం ముందుగా ఎకరాకు రూ.6 లక్షల చొప్పున ధర నిర్ణయించింది. రైతులు ముందుకురాకపోవడంతో రూ.12 లక్షల నుంచి 15లక్షల వరకు ధర నిర్ణయించింది. ఈ ధరకు కూడా రైతులు ససేమిరా అంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరాకు రూ.40-50 లక్షల వరకు ధర పలుకుతుంటే



ప్రభుత్వం రూ.12-15 లక్షల ఇస్తామనడం సరికాదని చెప్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు వదులుకునేది లేదని తేల్చిచెప్తున్నారు. ఇప్పటికే కొందరు రైతులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు స్టే విధించింది.

**పరిహారం పెంచేదే లేదు!**

పరిహారం రైతులు పెంచాలని కోరుతున్నా ప్రభుత్వం పెంచే ప్రతిపాదనలేదని అధికారులు చెప్తున్నారు. రాష్ట్రంలో చాలాచోట్ల పరిశ్రమల కోసం భూ సేకరణకు నోటిఫికేషన్లు జారీ చేశామని, ట్రిపుల్‌ఆర్‌లో పరిహారం పెంచితే మిగిలిన చోట్ల కూడా పెంచాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఎన్‌హెచ్ఏఐ పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. రైతులు నిరాకరిస్తే భూసేకరణ చట్ట నిబంధనల మేరకు ఆ సొమ్మును కోర్టులో జమ చేయనున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే టెండర్లు పిలిచిన ఎన్‌హెచ్ఏఐ, 3 నెలలు దాటినా బిడ్లను తెరవలేదు. కోర్టులో కేసులు పరిష్కారమయ్యాకే తదుపరి చర్యలు చేపట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ ఎప్పుడు కొలిక్కి వ స్తుందో, ట్రిపుల్‌ఆర్ పనులు ఎప్పుడు పట్టాలెక్కుతాయో అనేది సందిగ్ధంగా మారింది.

## రోజుకో మలుపుతో 'స్థానిక' ఎన్నిక

-మొదటిపేజీ తరువాయి

కలిసిమెలిసి గెలిచిన ఆ రెండు పార్టీలూ ఈ ఎన్నికలోనూ అదే వైఖరి పాటించనున్నాయి. అంతేకాకుండా ఎమ్మెల్యే నియోజకవర్గాల ఎమ్మెల్సీల ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సైతం కాంగ్రెస్ రంగంలో దిగలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**బీఆర్ఎస్ దూరం..**

ఎంఐఎంతో విభేదాల్లేని బీఆర్ఎస్.. ఆ పార్టీకికి మద్దతు ఇస్తుందా, లేక పోలింగ్‌కు గైర్హాజరవుతుందా అని ఆలోచిస్తున్న రాజకీయ పరిశీలకుల ఆలోచనలకు తెర దించుతూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీ పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. విప్ జారీ చేస్తామని, ఎవరైనా ధిక్కరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**కాంగ్రెస్ దారెటు ?**

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పోలింగ్‌లో పాల్గొంటుందా, లేక అది సైతం పోలింగ్‌కు దూరంగా ఉంటుందా? అనే చర్చలు రాజకీయ వర్గాల్లో మొదలయ్యాయి. ఎందుకంటే.. కాంగ్రెస్ పోలింగ్‌లో పాల్గొన్నా, పాల్గొనకపోయినా ఎంఐఎంకు వచ్చే నష్టమంటూ ఏమీ లేదు. కాంగ్రెస్ ఓటర్లు బీజేపీకి ఓట్లేసే అవకాశం లేదు. మిగిలింది ఎంఐఎం మాత్రమే అయినందున కాంగ్రెస్ పోలింగ్‌లో పాల్గొంటే ఆ పార్టీ మెజార్టీ పెరుగుతుందే తప్ప దానికి ఓటమి అంటూ లేదని చెబుతున్నారు. మొత్తం 112 మంది ఓటర్లలో బీజేపీకి 25 ఓటర్ల బలం ఉండగా, ఎంఐఎం బలం 49గా ఉంది. అంటే దాదాపు రెట్టింపు బలం. కాబట్టి ఎంఐఎం గెలిచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

**అనూహ్య పరిణామం ఏమైనా జరిగేనా?**

ఇదే తరుణంలో అనూహ్యంగా ఏమైనా జరగనుందా ? అన్న ప్రశ్నలు సైతం తలెత్తుతున్నాయి. అందుకు కారణం ఈసారి ఎలాగైనా ఈ ఎన్నికలో గెలవాలనే తలంపుతోనే బీజేపీ తమ అభ్యర్థిని బరిలో దింపిందని చెబుతున్నారు. అంతే కాదు.. పోలింగ్‌కు సంబంధించి సన్నాహక సమావేశం, మాక్‌పోలింగ్ వంటివి సైతం నిర్వహించారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం

-మొదటిపేజీ తరువాయి

మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ.. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా.. మన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం. రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది.. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు లాభమైతది అని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది. నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు. మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి. మత పిచ్చి అనేది మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట. 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు. రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందు, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది

-మొదటిపేజీ తరువాయి



ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోంది. సత్యం వద(సత్యం పలుకు), ధర్మం చర(ధర్మం ఆచరించు) సూత్రం ఆధారంగా ICSI పనిచేస్తోంది. ప్రతి కంపెనీ సెక్రటరీ ప్రతిరోజు ఈ సూత్రాన్ని ఆధారంగా పని చేస్తే దేశ వ్యాపార రంగం నిజాయితీ పారదర్శకతతో ముందుకు సాగుతుంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుంది. ఈ విజయం మీలాంటి ప్రొఫెషనల్స్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే సాధ్యమైంది. ఇప్పటికే జర్మనీ, జపాన్ లాంటి దేశాలు మన టాలెంట్ ని గుర్తించి, కంపెనీ సెక్రటరీలు, లాయర్లు, అకౌంటెంట్లను వారి దేశాల్లో పనిచేసేందుకు నియమించుకుంటున్నాయి. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. ఇంటలెక్చువల్, ప్రొఫెషనల్ స్కిల్స్ పెంచుకోవడం అంటే కేవలం వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాదు. సమాజంతోపాటు ప్రపంచ అభివృద్ధికి దోహదపడుతుందని విషయం గుర్తుంచుకోవాలి. భారత్ ఆత్మ నిర్భరత సాధించే దిశగా కంపెనీ ICSI లాంటి సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో కొలువుల జాతర

-మొదటిపేజీ తరువాయి



అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తుచేశారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లను.. జాబ్ క్యాలండర్ ప్రకారం విడుదల చేయనున్నామని ప్రకటించారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

**ఆర్టీసీలో భర్తీ చేసే ఉద్యోగాలివే..**

ఆర్టీసీలో మొత్తం 3038 ఉద్యోగాలను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. వాటిలో..

డ్రైవర్ -2000 శ్రామిక్ -743 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) - 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) - 114 డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23 సెక్షన్ ఆఫీసర్ (సివిల్) -11 అకౌంట్ ఆఫీసర్స్ - 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

## అవసరాల కోసం పార్టీలు మారను

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్ మణికొండలో పంచవటి సాయిలక్ష్మీ కాలనీలో ఏపీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్ల గణేశ్ పాల్గొని మాట్లాడారు. 'ఈరోజు మా ఇంట్లో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా చేసుకున్నాం. మా పాప ఈరోజు ఎవరి పుట్టినరోజని అడిగింది. దేవుడు పుట్టిన రోజు అని చెప్పా. సంక్రాంతి దీపావళి పండుగ కన్నా పవిత్రమైన పండుగ చంద్రబాబు పుట్టినరోజు' అని చెప్పానని బండ్ల గణేశ్ అన్నారు. చంద్రబాబు గొప్ప వ్యక్తిత్వం, నిజాయితీ ఉన్న వ్యక్తి అని బండ్ల గణేశ్ కొనియాడారు. ప్రేమిస్తే నిజాయితీగా ప్రేమిస్తా... అవసరాల కోసం పార్టీలు మారనని స్పష్టం చేశారు. చంద్రబాబు జైలుకు వెళ్లినప్పుడు ఎన్నో అద్భుతాలు జరిగాయని ఉద్ఘాటించారు. భువనేశ్వరిలో ఉన్న గొప్ప రాజకీయ నాయకురాలు బయటకు వచ్చారని అన్నారు. ఏపీ మంత్రి నారా లోకేష్ ఎంతో మారారని... తక్కువ టైంలో నాయకత్వ లక్షణాలు అలవరచుకున్నారని చెప్పారు.

## సంపాదకీయం

# సెంట్రల్ వర్సిటీ అటవీ భూములేనా

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద వివాదాస్పదంగా మారిన 400 ఎకరాల 'కంచ గచ్చిబౌలి' భూములపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ (సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ–సీఈసీ) నివేదిక కీలకంగా మారింది. పర్యావరణపరంగా అడవికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఆ భూమికి ఉన్నాయని సీఈసీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇన్నాళ్లూ ప్రభుత్వ రికార్డుల ప్రకారం, కంచ గచ్చిబౌలి భూములు 'కంచ అస్తాబల్ పోరంబోకు సర్కారీ' భూములుగా నమోదై ఉన్నాయి. సీఈసీ ఇచ్చిన నివేదికతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగే అవకాశం కనిపిస్తోంది.'కంచ గచ్చిబౌలి' భూముల వివాదంపై ఇప్పటికే సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది. ఏప్రిల్ 16న విచారణ సందర్భంగా చెట్లను కొట్టివేసిన వంద ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తదుపరి విచారణ మే 15కు వాయిదా వేసింది. అప్పటివరకు వివాదాస్పద '400 ఎకరాల కంచ గచ్చిబౌలి' భూముల్లో ఎలాంటి కార్యకలాపాలూ జరగకుండా స్టే విధించింది. సెంట్రల్ ఎంపర్డ్ కమిటీ నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఆనుకుని ఉన్న 'కంచ గచ్చిబౌలి' భూములపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో కేసు నమోదు కావడంతో ఏప్రిల్ 3న విచారణ మొదలైంది. చెట్ల నరికివేతను ఆపాలంటూ స్టే ఇచ్చింది. అనంతరం కేంద్ర సాధికార కమిటీని నియమించింది. ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ సభ్యులు వివాదాస్పద 400 ఎకరాలను పరిశీలించి, సుప్రీంకోర్టుకు నివేదికను సమర్పించారు. అయితే భూమికి సంబంధించిన హక్కులను తెలంగాణ ప్రభుత్వం 2024 జులైలోనే టీజీఐఐసీకి బదలాయించింది. దీంతో టీజీఐఐసీ ఈ ఏడాది మార్చి 30న ఆ ప్రదేశంలో చెట్లను నరికివేసి భూమిని చదునుచేసే పనులు మొదలుపెట్టింది."టీజీఐఐసీ వివరాల మేరకు 122 ఎకరాల్లో చెట్లను పూర్తిగా వేర్లతో సహా కొట్టేశారు" అని నివేదికలో సీఈసీ స్పష్టం చేసింది. వాల్టా చట్టం 2004 ప్రకారం కొన్ని మినహాయింపులున్న చెట్లను కొట్టివేయాలంటే సెల్ఫ్ డిక్లరేషన్‌తో కొట్టివేయొచ్చు. ఇందుకు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌కు ఫారం 13ఏ ఇచ్చి, నిర్దేశిత ఫీజు చెల్లిస్తే సరిపోతుందని అటవీ శాఖాధికారులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు."మార్చి 17నే టీజీఐఐసీ దరఖాస్తు చేసుకుంది. మార్చి 29న అవసరమైన పరిహారం కూడా చెల్లించింది" అని చెప్పారు. 125 మినహాయింపు లేని చెట్లను కూడా కూల్చివేసినట్లుగా ఏప్రిల్ 3న చిలుకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరిశీలనలో గుర్తించారని సీఈసీ తన నివేదికలో పేర్కొంది. 1524 చెట్లను కూల్చివేయగా.. అందులో 1399 చెట్లకు వాల్టా చట్టం నుంచి మినహాయింపులున్నాయి" అని చెప్పింది. సీఈసీ మొత్తం 69 పేజీల నివేదికను సుప్రీంకోర్టుకు ఇచ్చింది. ఇందులో కంచ గచ్చిబౌలి భూములకు 'అడవి' అని చెప్పడానికి కావాల్సిన గుణం ఉందని స్పష్టం చేసింది."ప్రాథమిక పరిశీలన ప్రకారం, ఆ ప్రాంత సహజ లక్షణం, పర్యావరణ పరంగా అడవిని తలపిస్తోంది" అని నివేదికలో పలుమార్లు ప్రస్తావించింది."ఈ ఏడాది మార్చి 4న అటవీ లక్షణాలు కలిగిన భూములు గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా చదును చేసే పనులు చేపట్టారు. వన చట్టం 2023ను పట్టించుకోకుండానే టీజీఐఐసీ చదును చేసే పనులు మొదలుపెట్టింది" అని సీఈసీ తన నివేదికలో పేర్కొంది. అలాగే టీజీఐఐసీ కూడా డీపీఆర్ సిద్ధం చేయకుండా నేరుగా అడవి వంటి లక్షణాలు కలిగిన ఆ భూమిని చదును చేయడానికి ముందుకెళ్లిందని సీఈసీ అభిప్రాయపడింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 1975లో దాదాపు 2324 ఎకరాలను కేటాయించింది . విశాలమైన ప్రాంతం కావడంతో ఇదంతా పచ్చదనం, చెట్లతో నిండి ఉంటుంది. జింకలు, నెమళ్లు కనిపిస్తుంటాయి. సీఈసీ తన నివేదికలో ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది." ఈ ప్రాంతం పర్యావరణం, పచ్చదనం పరంగా ఉన్నతంగా ఉంది. రాళ్ల అమరికలు, కుంటలు, జీవవైవిధ్యం కారణంగా అక్కడ ఏదైనా పనులు చేయాలంటే కచ్చితంగా గట్టి పరిశీలన జరగాలి. అటవీ చట్టాల ప్రకారం అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడమైనా సరే, నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. టీజీఐఐసీ తమకు యాజమాన్య హక్కులు ఉన్నట్లుగా చెబుతున్నప్పటికీ, అన్ని అనుమతులూ తీసుకోలేదు. భూమిని మార్టిగేజ్ చేయడం కూడా ఆర్థికంగా తీవ్రమైన ఉల్లంఘనగా భావించాలి" అని చెప్పింది. ఈ భూమిని బేకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ పేరుతో మార్టిగేజ్ చేసి నాన్–కన్వర్టబుల్ బాండ్లు జారీ చేసినట్లుగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏప్రిల్ 10న సీఈసీకి ఇచ్చిన నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. దీనిపై సుప్రీంకోర్టు ఏప్రిల్ 16న తన విచారణ సందర్భంగా స్పందించింది."భూమిని మార్టిగేజ్ చేశారా లేదా.. అనే విషయం జోలికి మేం వెళ్లదలుచుకోలేదు. మేం జీవ వైవిధ్యం గురించి మాట్లాడుతున్నాం" అని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి పనులూ మొదలుపెట్టకూడదుక్షేత్రస్థాయి అటవీ శాఖాధికారులు, వన్యప్రాణుల నిపుణులు, పర్యావరణవేత్తలు, ఐటీ, రిమోట్ సెన్సింగ్ నిపుణులు, సర్వే సంస్థ ప్రతినిధులతో కమిటీ వేసి అటవీ తరహా ప్రాంతాలను గుర్తించాలి. అటవీ చట్టం 2023 ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరంగా ఇబ్బంది లేకుండా భూములను విభజించేందుకు ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి.

# భారతీయతకు విశ్వగౌరవం




భారతదేశం భౌగోళికంగా ఒక దేశమే కావొచ్చు. కానీ ఇది అనేక సంస్కృతుల, భాషల, సంప్రదాయాల సమ్మేళనం. మన దేశ చరిత్ర చూసినప్పుడు, వేలాది సంవత్సరాల నాటి జ్ఞాన సంపద, తత్త్వ సారాలు కనిపిస్తాయి. మనం చెప్పుకునే రామాయణం, మహాభారతం, ఉపనిషత్తులు, నాట్యశాస్త్రం, భగవద్గీత వంటి గ్రంథాలు కేవలం మతపరమైన రచనలు కావు. అవి జీవన పాఠాలు. భారతీయత అనే భావనను నిర్వచించే మూలస్తంభాలు. ఈ సాంస్కృతిక సారస్వతానికి తాజాగా యునెస్కో ఇచ్చిన గుర్తింపు మన దేశానికి మాత్రమే కాక, ప్రపంచ మానవ సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. భగవద్గీతను, నాట్యశాస్త్రాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించడం ద్వారా భారతీయ విలువలకు, కళలకు అంతర్జాతీయ గౌరవం దక్కింది. భగవద్గీతను ఒక మతపుస్తకంగా చూడటం అన్యాయమే. అదొక తత్త్వశాస్త్ర గ్రంథం. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు ఆత్మవిశ్వాసంతో, ధర్మబద్ధంగా ఎలా స్పందించాలో తెలిపే మార్గదర్శి. గీతలో అర్జునుడు తన కర్తవ్యం విషయంలో సందిగ్ధంలో పడినప్పుడు, శ్రీకృష్ణుడు ఇచ్చిన ఉపదేశం కేవలం ఆ యుద్ధానికి మాత్రమే సంబంధించినది కాదు. అది యుగయుగాలుగా అన్ని తరాల మానవులకు వర్తించగల సందేశం. 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే వాక్యం ఎప్పటికీ మారని తత్త్వాన్ని తెలియజేస్తుంది. మనం ఫలితాల కోరిక లేకుండా, నైతికతను అనుసరించి కర్మ చేయాలని చెప్పిన ఈ సిద్ధాంతం ప్రపంచవ్యాప్తంగా మనుషుల జీవితాలను మార్చగల సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పుడు ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో గీతాపఠనం ఒక తత్త్వశాస్త్ర అధ్యయనంగా మారింది. అది మతపరంగా కాకుండా, తాత్వికంగా, జీవన విలువల పరంగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఈ దృష్టితో యునెస్కో దీన్ని ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చింది. ఇది భారతీయతకు వచ్చిన గౌరవమే కాక, ప్రపంచానికి మన జ్ఞాన సంపదను అర్థం చేసుకునే అవకాశం కూడా. గీతలోని ఉపదేశాలు విశ్వ మానవ విలువలకు దగ్గరగా ఉండటం వల్ల దీన్ని ఒక మానవతా గ్రంథంగా భావిస్తున్నారు. నాట్యశాస్త్రం విషయానికి వస్తే, ఇది కేవలం నాట్యకళకు సంబంధించిన పుస్తకం కాదు. ఇది మన కళా సంపదకు మూలమైన శాస్త్రరూపం. నాట్యం అంటే శరీరంతో చేసే విన్యాసాలు మాత్రమే కాదు. అది భావాలు, భావోద్వేగాలు, తత్త్వాలు అన్నిటినీ సమన్వయపరిచే ఒక సమగ్ర కళ. హస్త ముద్రలు, నవరసాలు, సంగీతమూ, నృత్యంతో కలసి ఒక సందేశాన్ని ఎలా తెలియజేయాలో నాట్యశాస్త్రం స్పష్టంగా వివరిస్తోంది. భారతదేశంలోని అనేక నాట్య రూపాలు%–% భరతనాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ%–% అన్నింటికీ నాట్యశాస్త్రమే మూలంగా ఉంది. ఇవి ప్రాంతీయ కళలు మాత్రమే కాదు. ప్రతి నాట్య రూపకంలోనూ భావప్రకటన, శరీరచలనం, సంగీత సామరస్యం ఉన్నాయి. ఈ రెండు గ్రంథాలకు యునెస్కో గుర్తింపు లభించడానికి వెనుక అనేక శ్రమలు ఉన్నాయి. భారత ప్రభుత్వం, ముఖ్యంగా ఇటీవల మోదీ ప్రభుత్వంలో, భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాల ప్రచారానికి పెద్దపీట వేసింది. విదేశాంగ శాఖ, యునెస్కో సంస్థలతో సమన్వయం, అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతినిధుల అవగాహన, ఇతర దేశాల మద్దతు%–% ఇవన్నీ ఈ గుర్తింపునకు కారణమయ్యాయి. ఈ గుర్తింపు మనకెంతో గర్వాన్ని కలిగించినప్పటికీ, ఇది ఒక బాధ్యతను కూడా గుర్తుచేస్తోంది. మనం ఈ సంపదను కాపాడాలి. యువతకు ఈ జ్ఞానాన్ని చేరవేయాలి. మన విద్యా వ్యవస్థలో ఈ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. చిన్నతనం నుంచే భగవద్గీతలోని తాత్విక భావాలను, నాట్యకళలోని సున్నితత్వాన్ని, మన సంప్రదాయాల విలువను పిల్లలకు నేర్పాలి. ఇది కేవలం పాఠ్యాంశంగా కాకుండా, ఒక జీవన విధానంగా ఉండాలి. మనకు కూచిపూడి అనే ప్రాచీన నాట్యకళ ఉంది. ఇది నాట్య శాస్త్రానికి ప్రాణం. కానీ, మనం ఈ కళను ఎంతవరకు సంరక్షిస్తున్నాం? అనే ప్రశ్న మనల్ని కాసేపు ఆలోచనలో పడేస్తుంది. ప్రభుత్వాల ప్రోత్సాహం తక్కువగా ఉండటం, పరిశోధనలకు సరైన వనరులు లేకపోవడం వల్ల, మన కళలు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నాట్య పాఠశాలలు, కళా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలను స్థాపించాలి. కూచిపూడి నాట్యకళను ప్రపంచానికి తెలియజేయగల ప్రణాళికలను తయారు చేయాలి. ఇప్పటి వరకు గీత, నాట్యశాస్త్రం లాంటి అంశాలను పాశ్చాత్య దేశాలు చాలాసార్లు 'పౌరాణిక రచనలు', లేదా 'తక్కువ విలువ ఉన్న విషయాలు'గా చూశాయి. కానీ ఇప్పుడు అదే ప్రపంచం వాటిని శాస్త్రీయంగా అంగీకరిస్తోంది. ఇది ఒక పెద్ద సాంస్కృతిక మార్పు. ప్రస్తుత గుర్తింపు కేవలం ఒక పురస్కారం కాదు. గీతా, నాట్యశాస్త్రం లాంటి గ్రంథాల పరిరక్షణ మనకు లభించిన అవకాశంగా కాకుండా, ఒక కర్తవ్యంగా భావించాలి. భారతీయత అనేది మాటల్లో చెప్పే భావం కాదు. అది అనుభవంలో, ప్రవర్తనలో, జీవనశైలిలో ప్రత్యక్షమవుతుంది. గీతలోని ధర్మబద్ధతను మన వృత్తిజీవితంలో పాటించాలి. నాట్యశాస్త్రంలోని కళాసౌందర్యాన్ని మన వ్యక్తిత్వంలోనూ కలుపుకోవాలి. మనం మన జ్ఞాన సంపదను మనం గౌరవిస్తే, ప్రపంచం కూడా గౌరవిస్తుంది. విద్య, పరిశోధన, కళ, తత్త్వశాస్త్రం%–% అన్నింటిలో మన సంపదను అర్థవంతంగా వినియోగించాలి. అప్పుడు మాత్రమే ఈ యునెస్కో గుర్తింపు సార్థకం అవుతుంది.

# వినాశనబాటలో విశ్వవిద్యాలయాలు



హార్వర్డ్ విశ్వవిద్యాలయం తన స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వాధీనం చేయబోదు. తన రాజ్యాంగ హక్కులు వదులుకోబోదు... ఏ పార్టీ ప్రభుత్వమైనా సరే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏమి బోధించాలి, ఏ విద్యార్థులను చేర్చుకోవాలి, ఏ సిబ్బందిని నియమించుకోవాలి, ఏ పరిశోధనలు జరపాలి అనే విషయాలు ఆదేశించజాలదు'... విశ్వవిద్యాలయ వ్యవహారాల నిర్వహణలో పాలకుల జోక్యానికి ప్రతిస్పందిస్తూ ఏ భారతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఇంత నిక్కచ్చిగా మాట్లాడి ఉంటారు? సమాధానం 'ఎవ్వరూ కారు' అని మాత్రమే. ఈ కాలమ్ ప్రారంభ మాటలు హార్వర్డ్ విశ్వవిద్యాలయ (అమెరికా సంయుక్త రాష్ట్రాల కంటే పురాతన సంస్థ) అధ్యక్షుడు అలాన్ గార్బర్‌వి. ఈ ధరిత్రిపై తన కంటే శక్తిమంతుడు అయిన వ్యక్తి మరొకడు లేడని విశ్వసిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలను గార్బర్ ధిక్కరించారు. అందుకు ఆగ్రహించిన ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి 2.2 బిలియన్ డాలర్ల నిధుల విడుదలను నిలిపివేశారు. అయినప్పటికీ శ్వేత సౌధ ఆసామీ ఆదేశాలను పాటించేందుకు హార్వర్డ్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. గత నెలలో మరో ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం కొలంబియాకు 400మిలియన్ డాలర్లను మంజూరు చేసేందుకు ట్రంప్ నిరాకరించారు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆయన షరతులకు కొలంబియా సమ్మతించింది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వెబ్‌సైట్ ప్రకారం జనవరి 25, 2023 నాటికి భారత్‌లో 1074 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు 460బీ డీమ్డ్ విశ్వవిద్యాలయాలు 128, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు 56, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు 430 వెరసి మొత్తం 1074. స్వాతంత్ర్య సాధనకు చాలా పూర్వమే 1857లో ప్రారంభమైన కలకత్తా, మద్రాస్, బాంబే విశ్వవిద్యాలయాలు కూడా వీటిలో ఉన్నాయి. యూజీసీ గవర్నర్–ఛాన్సలర్ మధ్య అభిప్రాయ విభేదాలు కారణంగా మద్రాసు విశ్వవిద్యాలయానికి ఆగస్టు 2023 నుంచి వీసీ నియామకం జరగనేలేదు. పార్లమెంటు చేసిన చట్టాలు, యూజీసీ చట్టం–1956ను యూజీసీ అమలుపరుస్తున్న తీరుతెన్నుల పుణ్యమా అని భారతీయ విశ్వవిద్యాలయాలు స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతున్నాయి. యూజీసీ చట్టంలోని 12వ సెక్షన్ ప్రకారం బోధనా ప్రమాణాలను నిర్ణయించడం, పరీక్షలు, పరిశోధనల నిర్వహణకు విశ్వవిద్యాలయాలకు యూజీసీ నిధులు ఇస్తుంది. 1984లో సెక్షన్ 12ఎ ను చేర్చి సెక్షన్ 14ను సవరించడం ద్వారా యూజీసీ అధికారాలను విస్తృతపరిచారు. నిధుల పంపిణీ అధికారాలు ఉన్న కారణంగా యూజీసీ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ప్రతి వ్యవహారంలోను నియమ విరుద్ధంగా జోక్యం చేసుకోవడం అధికమయింది. సదరు నిబంధనలు ఇచ్చిన అధికారాలతో ఒక విశ్వవిద్యాలయం స్వతంత్ర ప్రతిపత్తిని యూజీసీ పూర్తిగా హరించి వేయగలుగుతోంది. యూజీసీపై నియంత్రణ ద్వారా భావజాల పక్షపాతంతో వ్యవహరించే కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకాలు, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, పరిశోధనా రంగాలు, పరీక్షల నిర్వహణను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తోంది. యూజీసీ నిర్దేశిస్తున్న కొన్ని అనుచిత నిబంధనలు: అధ్యాపకులు, ఇతర బోధనా సిబ్బంది విద్యార్హతలు, నియామకాలకు సంబంధించిన నిబంధనలుబీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)బీ నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (నీట్)బీ జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ)బీ కామన్ యూనివర్శిటీ ఎంట్రెన్స్‌బీ ది లెర్నింగ్ అవుట్ కమ్స్ –బేస్డ్ ఫ్రేమ్‌వర్క్ (ఎల్‌ఓసీఎఫ్)బీ చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్), నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్). వైస్ ఛాన్సలర్లు 'అవశిష్ట' అధికారాలను ఉపయోగించుకుంటున్న కారణంగా వీసీల ఎంపిక, నియామకం వ్యవహారాలను యూజీసీ తన నియంత్రణలోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నది. నా అభిప్రాయంలో ప్రభుత్వ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బోధన, బోధనేతర సిబ్బంది, ముఖ్యంగా వీసీల ఎంపిక, నియామకాలలో యూజీసీకి పాత్ర లేదు, ఉండకూడదు. మరి యూజీసీ అటువంటి పాత్ర నిర్వహించేందుకు అనుమతిస్తే అది విశ్వవిద్యాలయాల జాతీయీకరణకు రంగాన్ని సిద్ధం చేయడమే అవుతుంది. విశ్వవిద్యాలయాపై విస్తృత నియంత్రణ ఉన్నత విద్యారంగంలో పరిస్థితుల మెరుగుదలకు దోహదం చేస్తుందా? ఏ భారతీయ విశ్వవిద్యాలయానికి ప్రపంచ అగ్రగామి 100 విశ్వవిద్యాలయాలలో స్థానం లభించడం లేదు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ ఉన్నత విద్యాసంస్థ బాంబే ఐఐటి. ఈ సంస్థకు లభించిన ర్యాంక్ 118. అక్టోబర్ 21, 2024 నాటికి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టుల సంఖ్య 5182 అని ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించింది. ఐఐటీ గ్రాడ్యుయేట్ల ఉద్యోగ నియామకాలు (ప్లేస్‌మెంట్స్) తగ్గి పోయాయని విద్యాశాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం వెల్లడించింది. 2021–22 నుంచి 2023–24 సంవత్సరాల మధ్య ఈ నియాకాలు పది శాతానికి పైగా తగ్గి పోయాయి. ఎన్‌ఐటీ గ్రాడ్యుయేట్ల ప్లేస్‌మెంట్‌లు కూడా 10.77 శాతం మేరకు తగ్గిపోయాయి. భారతీయ విశ్వవిద్యాలయాలలో శిక్షణపొంది నోబెల్ పురస్కారం పొందిన ఒకే ఒక్క భారతీయ శాస్త్రవేత్త సి.వి. రామన్ మాత్రమే. విద్యావిషయక స్వేచ్ఛ కుదించుకుపోతోంది. ఇదొక ఆందోళనకరమైన పరిణామం. అసహన సమూహాలు జేఎన్‌యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, జమియా మిలియా, ఏఎమ్‌యూ, జాదవపూర్, జమ్ము సెంట్రల్ వర్శిటీలతో సహా పలు విశ్వవిద్యాలయాలు (వాటి అధ్యాపకులు, విద్యార్థులు)పై విమర్శానాస్త్రాలను సంధిస్తున్నాయి. భౌతిక దాడులకూ పాల్పడుతున్నాయి. యూజీసీ చట్టాన్ని రద్దు చేసి, పునః రూపొందించి, అమలుపరచనిపక్షంలో విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి ఒక సుదూర లక్ష్యంగా మాత్రమే ఉండిపోతుంది. పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో ఆర్థిక వనరులను సమకూర్చుకోకపోతే విద్యావిషయక స్వేచ్ఛ ఒక ఎండమావి అవుతుంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు బదులు సంపన్న కుటుంబాలు, కార్పొరేట్ సంస్థలు నిధులు సమకూర్చి ప్రమోట్ చేసే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు పెరిగిపోతాయి. వితరణశీలతే ఆ భాగ్యవంతుల సంకల్పం కావచ్చు కానీ ఫలితం మాత్రమే పక్కా వ్యాపారమే సుమా!

# ఉప్పల్ భరత్‌నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు





పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)**ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లోని మురికివాడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు.డివిజన్‌లోని భరత్‌నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను రజితపరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.సకాలంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మాలబస్తీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇవే కాకుండా మరో రూ.1.60 కోట్లతో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్టుగా చెప్పారు.ఇవే కాకుండా డివిజన్‌లో మిగతా అన్ని కాలనీలలోనూ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.హరిలాల్ నాయక్,డి.ఈ.వినీల్,ఏఈ మౌనిక,సల్ల ప్రభాకర్ రెడ్డి, గౌరిగే మహేష్,రామ్ రెడ్డి,కృష్ణారెడ్డి బూత్కూరి మదన్ గౌడ్,కిషోర్,ప్రశాంత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వహీద్,కాలనీవాసులు పాల్గొన్నారు.


# వనజీవి" రామయ్య జ్ఞాపకార్థం వన మహోత్సవం





**హైదరాబాద్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** ప్రకృతి ప్రేమికుడు,వనజీవి రామయ్య జ్ఞాపకార్థం న్యూవిజన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో ప్రకృతి నిలయం వెంచర్ లో న్యూవిజన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరసయ్య పలువురి ప్రముఖుల సమక్షంలో మొక్కలను నాటి రామయ్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ...ఒక మనిషి కోటి మొక్కలు నాటి ప్రపంచ రికార్డు సృష్టించి మనందరికీ ఆదర్శంగా నిలిచాడని అన్నారు.దేశంలో ఉన్న కోట్లాదిమంది ప్రజలు ఒక్కొక్కరు ఒక్క మొక్కను నాటిన కోట్లాది మొక్కలు వృక్షాలుగా అవతరిస్తారని అన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్యగారి ఆశయాలను ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాలంటే పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు నాటడమే ఏకైక మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రతి మనిషి సంవత్సరానికి ఒక మొక్క నైనా నాటి దాని సంరక్షణను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు కే.వెంకటేశ్వర్లు కోలా బాబురావు,పునీరెడ్డి జైపాల్ రెడ్డి,విక్రమ్ శ్రావణ్ రెడ్డి,, పుష్పలత సురేష్ రాజురెడ్డి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముట్టడి,ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం





**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)**జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిప్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఈడి ముట్టడి కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈడీ కార్యాలయం ముట్టడించి,ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు. కేంద్ర పోలీస్ బలగాలు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆకారపు అరుణ్ పటేల్,లను అరెస్టు చేసి బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బోయినపలి పోలీస్ స్టేషన్ కి కంటైన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ వెళ్లి యువజన కాంగ్రెస్ నేతలను పరామర్శించారు.యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు కేంద్ర పోలీసు బలగాలు తరలించారు. ఉప్పల్ నుండి అరెస్ట్ అయిన వారిలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రటరీ సచిన్,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు,బిన్నీ, చింటూ సురేష్ నాగరాజ్ మహేష్,భాస్కర్,భాను తదితరులు ఉన్నారు.

## రామయ్యగారి ఉడిపి హోటల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఔత్సాహికులు సాయిరామ్.ప్రియా యాదవులు ఏర్పాటు చేసిన రామయ్య గారి ఉడిపి హోటల్ ను డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతి వస్తువు నాణ్యత గానే ఉంటే వినియోగదారులు వాటికే ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేస్తున్నారన్నారు.యువత ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో వ్యాపారాలు,వస్తు తయారీ యూనిట్లు, ఇతర సర్వీస్ సెంటర్లు ప్రారంభించి మరో పదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె సూచించారు. నాణ్యతతో పాటు రుచికరంగా ఆహార పదార్థాలు తయారు చేస్తేనే హోటల్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివరాం కామేష్,నారాయణదాసు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం కమిటీ ఎన్నిక..



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఎలేందర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా మోటే నరసింహ కురుమ, ఉపాధ్యక్షులుగా కొండ్రు హనుమంతు కురుమ,గౌరిగె సత్తయ్య కురుమ,ప్రధాన కార్యదర్శిగా కంచర్ల పరుశురాం కురుమ,సంయుక్త కార్యదర్శులుగా బండ లక్ష్మయ్య కురుమ,కరికే నాగరాజు కురుమ, కోశాధికారిగా క్రరీ రాజు కురుమ సభ్యులుగా గౌరిగ మల్లేష్ కురుమ,జెన్ని రఘు కురుమ,చిందం వెంకటేష్ కురుమ,బండారి మంజుల కురుమ,కిమిడి ఇందిరా కురుమ,గోరిగె బీరప్ప కురుమ,గౌరిగి దేవేందర్ కురుమ,ఎర్ర రాజు కురుమ తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గౌరిగే రమేష్ కురుమ,రాష్ట్ర కార్యదర్శి,హైకోర్టు న్యాయవాది గౌరిగే మల్లేష్ కురుమ,జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ, ఉపాధ్యక్షులు గౌరిగే పెద్ద మల్లేష్ కురుమ,వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ సలహాదారులు గౌరిగే ఐలయ్యకురుమ,చిందాల శ్రీశైలం కురుమ బర్ల కృష్ణ కురుమ కొల్లు లక్ష్మీ కురుమ,బట్కిరి బీరప్ప కురుమ కొల్లు ఐలయ్య కురుమ,కొల్లు బాలరాజు కురుమ,లు పాల్గొన్నారు.

## మల్లాపూర్ శ్రీశ్రీ అక్క మహంకాళి కామరాతి సమేత బీరప్ప స్వామిగుడి కమిటీ..



**ఉప్పల్,ఏప్రిల్ 20(సూర్యరేఖ)** మల్లాపూర్ శ్రీ శ్రీ అక్క మహంకాళి కామరాతి సమేత బీరప్ప స్వామిగుడి కమిటీ చైర్మన్ గా జెట్టా శ్రీశైలం,వైస్ చైర్మన్,లుగా వస్పరి శ్రీనివాస్,కంది రాములు,జనరల్ సెక్రటరీగా వనకాల వీరేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,లుగా కొక్కలకొండ రవి శీతాల ఐలయ్య,చీర జంగయ్య,సూర్ణం శివ సంయుక్త కార్యదర్శులుగా బుగ్గ గణేష్ సూర్ణ కొట్టి,దొడ్డి నర్సింహా,గోవింద్ రవీందర్ ప్రచారకార్యదర్శిగా బెల్లం కుమార్,మేకల నర్సింహా,బొడ్డు బుచ్చేందర్,గోరకంటి యకరాజు కోశాధికారిగా చిరునాగుల వీరేష్ సలహాదారులుగా వస్పరి చంద్రయ్య తాటిపెల్లి కొమురయ్య,కంది నర్సింహా జల్లి శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా వనకాల నవీన్,బర్మా స్వామి,జోగు రాంచేందర్,చిగుళ్ల రాజు ఇరుమాళ్ళ నాగరాజు,తాటిపెల్లి యాదగిరి బెల్లం సంపత్,బట్టు పరశు రామ్ జోగు వెంకటేష్,కొక్కలకొండ ఉపేందర్ ముత్తా శ్యామ్ సుందర్ కాకర్ల కుమార్ కొక్కలకొండా ఉపేందర్ (బీరయ్య)శెట్టి మల్లేష్,వస్పరి సంపత్,లు ఎన్నికయ్యారు.

# ఇంద్రవెల్లి నెత్తుటి గాయాలకు 44 ఏళ్లు

తొలిసారి అధికారికంగా అమరవీరుల సంస్మరణ దినం..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** ఇంద్రవెల్లి నెత్తుటి గాయాలు నేటితో 44 ఏళ్లు పూర్తి చేసుకున్నాయి.44 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు ఇంద్రవెల్లి స్వచ్ఛ వాయువులను పెంచుకుంది. ఇంద్రవెల్లి సంస్మరణ దినోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి అధికారికంగా నిర్వహించింది. అంశాల నడుమ ఇంద్రవెల్లి అమరవీరుల అర్పించడంపై 44 ఏళ్లుగా ఉన్న నిషేధం, నిర్బంధాలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎత్తేసింది.స్వచ్ఛ వాతావరణం మధ్య సాస్ మటనా దినోత్సవం జరపాలన్న ఆదివాసీల సంఘాల విజ్ఞప్తి మేరకు ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినోత్సవం అధికారికంగా నిర్వహించేందుకు ముందుకు వచ్చింది.ఈ నిర్ణయంతో ఆదివాసీలు అమరవీరుల కు స్వచ్ఛ నివాళులర్పించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం హిరాపూర్ గ్రామం అమరవీరుల స్తూపం అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం జరిగిన అమరవీరుల దినోత్సవం ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జు,మంత్రి సీతక్క అధికారికంగా పాల్గొన్నారు.






**గత చరిత్ర..**

1981 ఏప్రిల్ 20వ తేదీన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేశారు.గిరిజనులు భూమికోసం భుక్తి, కోసం,ఆనాటి ప్రభుత్వం నుండి విముక్తి కొరకు జల్ జంగల్ జమీన్ అని నినాదిస్తూ పోరాటం మొదలుపెట్టింది.ఈ పోరాటానికి అనుమతి లేదంటూ అప్పటి ప్రభుత్వం కఠిన ఆంక్షలు అమలు చేసింది.అదే అదేమీ లెక్క చేయకుండా తుపాకి తోటలకు సైతం భయపడకుండా "మావ నాటే మావ సర్కార్"అంటూ నినాదిస్తూ పోరాటం మొదలు పెట్టింది.ఆనాటి పోరాటంలో 13 మంది ఆదివాసీలు మరణించినట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. మృతుల సంఖ్యలో 100కు పైగానే ఉంటుందని ఆదివాసీల అంచనా ఆనాటి అమరవీరులను స్మరిస్తూ ఆదివాసీలు ప్రతి ఏటా ఏప్రిల్ 20వ తేదీన అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది.

## ఆకెనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు మహోత్సవం










**బెల్లంపల్లి,ఏప్రిల్ 20(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం వీడ్కోలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి జేరిపోతుల తెలిపారు. పాఠశాలలో ఐదవ తరగతి చదివి ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని పూర్తిచేసుకుని పాఠశాల వదిలి వెళ్తున్న విద్యార్థులకు,ఇతర విద్యార్థులు అందరూ కలిసి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల ఆటపాటలు..ఉపాధ్యాయుల మంచి మాటలు ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

**గొప్ప స్థాయికి ఎదగాలి..**

ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో గొప్ప స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఎక్కడికి వెళ్లినా క్రమశిక్షణగా మెలుగుతూ మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు కె జ్యోతి,ఆ.సునీల్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత,విద్యార్థిని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 27న జరిగే సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయండి

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,ఏప్రిల్20(సూర్యరేఖ)** ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంతో జీవించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నార న్నారని ఆరోపించారు.రైతు బంధు లేక సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత పథకాలు కాదని,అవి ఉత్త పథకాలే అన్నారు. మండలంలోని కాకుండా రాష్ట్రంలో కూడా ఎక్కడ చూసినా వరి పంటలు ఎండిపోతున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని,అది మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని,మళ్లీ ఒకసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ప్రభుత్వంలోకి తీసుకురావడం ఖాయమన్నారు.బీఆర్ఎస్ మంజూరు చేసిన పథకాలను పేరు మార్చుకుంటూ వారి పేరు పెట్టుకుంటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంపేట మండలానికి ఏమి కొత్తగా కట్టించారో చూపెట్టాలని అన్నారు.ఇప్పటికైనా అభివృద్ధిపై సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటు వంటి మోసపూరిత హామీలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తలపెట్టనున్న వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే కూతురు వివాహానికి ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** హైదరాబాద్ లోని హైటెక్స్ కన్వెన్షన్ లో ఆదివారం జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య శివ దినేష్ రెడ్డి,ల వివాహానికి హాజరై నూతన వధూవరులను మంత్రులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ,లు మాజీ ఎమ్మెల్యే లు మాజీ ఎమ్మెల్సీలు ఆశీర్వదించడం జరిగింది.

## శ్రీకీ"శే" పన్నాల మణిదీప్ (బన్నీ) జయంతి సందర్భంగా సాయి భోజన్ పంపిణీ..



**బెల్లంపల్లి,ఏప్రిల్ 20 (సూర్య రేఖ)** బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు శ్రీ కీ"శే" పన్నాల మణిదీప్ (బన్నీ) జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు,వృద్ధులకు, అనాథలకు రోగులకు పేదవారికి,అన్నార్తులకు అన్నదానం పంచినట్లు తెలిపారు.సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్,లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, ట్రస్ట్ సభ్యులు సేవకులు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులకు విరాళం ఇచ్చిన బండి ప్రభాకర్ యాదవ్







**బెల్లంపల్లి,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** గంగారంనగర్ 13వ వార్డులో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం కార్యక్రమంలో ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయానికి లక్ష రూపాయలు పోచమ్మ గుడి నిర్మాణ పనులకు విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆ పోచమ్మ తల్లి దీవెనలు అందరికీ ఉండాలని కోరారు నా వంతు లక్ష రూపాయలు గుడి పునర్నిర్మాణ పనుల కోసం ఇవ్వడం జరిగిందని,ఎవరికి తోచిన సహాయం చేసి గుడి అభివృద్ధి కోసం పాటుపడాలని వారు తెలిపారు.ఈ కాంగ్రెస్ నాయకులు,సన్నీ బాబు, 13వ వార్డు కాంగ్రెస్ నాయకుడు అఖిల్,13 వార్డు బస్తీ ప్రజలు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం రామాంతపూర్ డివిజన్ లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర







**భారత రాజ్యాంగాన్ని,అంబేద్కర్‌ను కాపాడుకుందాం..**
**సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరం..**
**రామంతాపూర్ ఇందిరనగర్ లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ..**

**ఉప్పల్,ఏప్రిల్ 20(సూర్యరేఖ)** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అదివారం రామాంతపూర్ ఇందిరనగర్‌లో ర్యాలీ నిర్వహించారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందు ముల పరమేశ్వర్‌రెడ్డి రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,డివిజన్ కో-ఆర్డినేటర్ లింగం పల్లి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను,మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ,దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు.ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుంద న్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్వి మురళి గౌడ్, రామంతాపూర్,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ గరిక సుధాకర్ ముత్యాల జంగయ్య ముత్యాలు బాబు రాజిరెడ్డి ఉపేందర్ రెడ్డి,జలీల్ పాషా అజమంత్ శామ్యూల్ సందీప్ సతీష్ గౌడ్ బాలరాజ్ భాస్కర్ విజయ్ ఖాసీంగౌడ్ రాంచందర్ అశోక్ జిల్లు శ్రీధర్,సతీష్ వినేష్ విజయ్ నాగమల్లయ్య మల్లేష్ యాదవ్,కన్నా యాదవ్,నరేష్ రెడ్డి,రాజు నాగరాజ్ సచిన్ రాజమౌళి,జంగా రెడ్డి,మహేష్ షాఖీల్ నవీన్ చింటూ రామకృష్ణ,వినయ్ తోట శంకర్ స్వామి రఘు,సురేష్,ప్రకాష్ విశాల్ ధనుష్ అంబికా గాయత్రి,శ్రీలత,శాంతి,అనిత రామాంతపూర్ డివిజన్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ లో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**వివరాలు తెలిపిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** తెల్లవారుజామున రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో కిటికీ పక్కన మొబైల్ ఫోన్ పెట్టీ పడుకున్న బుర్ర రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ అదేవిధంగా ఆ ఇంటి ఎదురుగా ఉన్న మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య అనే మహిళ మెడలోని మూడు తులల పుస్తెల తాడుని గుర్తు తెలియని దొంగలు లాక్కుని అక్కడి నుండి బైక్ మీద పారిపోయాడు.ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కేసులు నమోదు చేసి, రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ జా (డి.ఐ.జి) మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసుల సహకారంతో బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు పరిశీలించి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పోలీసులకు చైన్ స్నాచింగ్ చేసిన దొంగ గోదావరిఖని కాకతీయ కాలనీకి చెందిన గుంజ ఇమాన్యుల్‌గా గుర్తించారు.వెంటనే పోలీస్ బృందాలు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, సింగరేణి ఏరియా హాస్పిటల్ చౌరస్తాలో బైక్ మీద వెళ్తున్న నిందితుడిని గుర్తించి బైక్ తో సహా అతన్ని పట్టుకొని అతడిని తనిఖీ చేయగా అతని జేబులో మూడు తులాల బంగారు పుస్తెలతాడు,మొబైల్ ఫోన్ దొరికాయి.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ...నేరస్తుడు గుంజ ఇమాన్యుల్(23)కాకతీయ కాలనీ,గోదావరిఖనిలో నివసిస్తాడు.జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడు.ఇతనీపై గతంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో దొంగ తనం కేసు నమోదయింది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, వెంటనే ఈ సంఘటన పై పోలీసులు స్పందించి, సిసిఎస్ పోలీసుల సహకారంతో 24 గంటలు గడవకముందే దొంగను పట్టుకున్నట్లు ఏసిపి రవికుమార్ తెలిపారు.ఈ రెండు కేసులను ఛేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్,క్రైమ్ టీం సిబ్బంది జంగు, రాకేష్ మహేష్ వెంకటేశ్ అదేవిధంగా సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్ సతీష్ లను అభినందించి వారికి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ కాశిపేట ఎస్ఐ ప్రవీణ్,సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు శ్రీనివాస్ సతీష్ కాసిపేట కానిస్టేబు ల్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఈస్టర్ వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఏప్రిల్20(సూర్యరేఖ)** ప్రజల కోసం రక్తాన్ని చిందించి ప్రాణత్యాగం చేసి తిరిగి లేచిన యేసును నిరంతరం ప్రార్థించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ మెథడిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరిగాయి.సంగీత వాయిద్యాల తో పాటలు పడుతూ ఆరాధనతో పాటు దైవ సేవకులు,ముఖ్య ప్రసంగికులు బైబిల్ వాక్యం ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తో పాటు డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్,కోరని దయానంద్ పలుగు చెరువు మహేష్,వివిధ గ్రామాల క్రైస్తవులు ఆరాధనలో పాల్గొన్నవారిలో ఉన్నారు.మెథడిస్ట్ చర్చ్ సెక్రటరీ బ్రదర్ ప్రకాష్, రగండంపల్లి శ్రవణ్ కుమార్ వారి బృదం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఉప్పల్ ఎమ్మెల్యే కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)**హైదరాబాద్ హైటెక్ సిటీ హైటెక్స్ ఫంక్షన్ హాల్-4 లో జరిగిన ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య,శివదినేష్ రెడ్డి,ల వివాహానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,చిల్కానగర్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** హైటెక్స్ లో జరిగిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి కూతురు చిరంజీవి అలేఖ్య రెడ్డి,శివ దినేష్ రెడ్డి,ల వివాహ వేడుకలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...



**నిజాంపేట,ఏప్రిల్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన నీలం ప్రత్యుషకి రూ.17,500,కమ్మరి బ్రహ్మాచారికి రూ.1700,సుజాతకు రూ.11 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు సహకరించిన ఎంపీ రఘునందన్ రావు,మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, నీలం తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన జింబాబ్వే బౌలర్లు.. స్వల్ప స్కోర్‌కే కుప్పకూలిన బంగ్లాదేశ్



ఐపీఎల్ రసవత్తరంగా సాగుతున్న వేల బంగ్లాదేశ్, జింబాబ్వే మధ్య టెస్ట్ మ్యాచ్ మొదలైంది. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. ఇందులో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 20) తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. సిల్హెట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి రోజు జింబాబ్వే బౌలర్లు రెచ్చిపోయారు. ముజరబానీ, వెల్లింగ్టన్ మసకద్జ తలో 3.. న్యాయుచి, మదెవెరె చెరో 2 వికెట్లు తీయడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌కు ఇది నాలుగో అత్యల్ప స్కోర్. బంగ్లా ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్ (56) అర్ధ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ నజ్మల్ హసన్ షాంటో (40), జాకిర్ అలీ (28), మహ్మదుల్ హసన్ రాయ్ (14), షద్మాన్ ఇస్లాం (12), హసన్ మహమూద్ (19) రెండంకెల స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ముష్ఫికర్ రహీం 4, మెహిది హసన్ మిరాజ్ 1, తైజుల్ ఇస్లాం 3, నహిద్ రాణా డకౌటయ్యారు. ఖలీద్ అహ్మద్ 4 పరుగులతో అజేయంగా నిలిచాడు. అనంతరం బరిలోకి దిగిన జింబాబ్వే తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసింది. ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ 40, బెన్ కర్రన్ 17 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

# గుడ్ మార్నింగ్ మణికొండతో ప్రజల సమస్యల పరిష్కారం





ముున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీతారాం ధూళిపాళ

**మణికొండ,ఏప్రిల్20(సూర్యరేఖ)** గుడ్ మార్నింగ్ మణికొండతో ప్రజల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీతారాం ధూళిపాళ అన్నారు.ఆదివారం గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ల్యాంకో హిల్స్ పరిధిలోని ఏఎస్ బిఎల్ లేక్ సైడ్ టవర్ అపార్ట్మెంట్ కు వెళ్లారు.స్థానిక ప్రజల ముఖ్య సమస్యగా ఇరుకు రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగే విధంగా సైన్ బోర్డులు పెట్టి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని వాపోయారు.పరిష్కార మార్గంగా ల్యాంకో హిల్స్ నుండి సాయికృప వారు వేసిన లేఔట్ ప్రకారం హై టెన్షన్ వైర్ల క్రింద పద్మనాభ స్వామి ఆలయం వెళ్ళడానికి అనువుగా ఏర్పాటు చేసిన పాత రహదారి మార్గ సూచికలు ఉన్నా ఫెన్సింగ్ వేసి రహదారి మూసివేయడం జరిగిందని,ఆ ఫెన్సింగ్ తొలగించి ప్రజల సౌకర్యార్థం రహదారి కొనసాగించాలని కోరారు.మున్సిపాలిటీ వారు ఒక వైపు,రిజిస్ట్రేషన్ అధికారులు మరొక వైపు ఒక ఫ్లాట్ కు ఆస్తి పన్ను ఇద్దరికి కట్టమని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రహదారి వీధి దీపాలు లేనందున నిర్మానుష్యం గా ఉన్న స్థలంలో రాత్రి కాగానే కొంత మంది మత్తు పానీయాలు సేవించిన తరువాత పెద్దగా అల్లర్లు చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కావున పోలీసు పెట్రోలింగ్ చేయాలని తెలిపారు.అపార్ట్మెంట్ వెనుక ఉన్న ఖాజాగూడ




సరస్సు కొద్దికొద్దిగా కబ్జాకు గురవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కృష్ణ,శ్రీధర్ నాయుడు ప్రశాంత్ శ్రీధర్ జైరామ్ నరేష్ కోటిరెడ్డి సురేష్ శ్రీకాంత్ శివ రాణా శ్రీనాథ్ రెడ్డి సిద్దేశ్వర్ రవీందర్ బాలు,రఘు ఉయ్యాల రమణరెడ్డి కృష్ణ,ఆశ శాంత విశ్వజిత్,సచిన్ లతో పాటు గుట్టమీది నరేందర్ అందే లక్ష్మణ్ రావు ఉపేంద్రనాథ్ రెడ్డి,సంగం శ్రీకాంత్,కోడిచెర్ల దేవేందర్,యాలాల కిరణ్ భానుచందర్, జైరామ్ సుమనళిని,షేక్ ఆరిఫ్ చెరుకూరి బాలాజీ రమణ మూర్తి,యాలాల బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





**రాజేంద్రనగర్,ఏప్రిల్20(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజును పురస్కరించుకొని రాజేంద్ర నగర్ సర్కిల్‌లోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో సిఎన్‌బి ఆర్మీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ జీహెచ్ఎంసీ పార్కులో నిర్వహించారు.దీనిలో అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ కార్యక్రమం జరగగా పలువురు ప్రముఖులు పాల్గొని చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చంద్రబాబు తమ దశాబ్దాల రాజకీయ అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. టెక్నాలజీ మౌలిక సదుపాయాలు,రైతుల సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి మరపురానిదని తెలిపారు.యువతకు మార్గదర్శకుడిగా ఆయన ప్రేరణగా నిలుస్తున్నారని చెప్పారు.ఈ వేడుకలో బండారి యాదగిరి,కాశీగారి యాదగిరి యంజాల మహేష్ రాజు,ఏర్వ సత్యనారాయణ తిరుమల వెంకటేష్,కుంకుల్లా దత్తు,శివ నారాయణ బాస శ్రీనివాస్ మహిపాల్ సీతారాం పాండు గట్టయ్య శేఖర్ గౌడ్ కొండల్ మహేందర్ ప్రభాకర్ గౌడ్ సంతోష్ గౌడ్ మధు,మునిగిపాటి వెంకటేష్ స్వామి గౌడ్ దేవేందర్,వడిగాచర్ల మల్లేష్, శరణమ్మ పుష్ప గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ కురుమ సంఘం నూతన కమిటీ..



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** మల్లాపూర్ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కురుమ సంఘం పెద్దల సమక్షంలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి.అధ్యక్షులుగా బెల్లం బక్కయ్య కురుమ,ప్రధాన కార్యదర్శిగా కంది రాము కురుమ,ఉపాధ్యక్షులుగా చిగుళ్ల రమేశ్ కురుమ బొడ్డు నాగ మల్లయ్య కురుమ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిరునాగుల పాండు కురుమ,శీతాల వెంకటయ్య కురుమ నాగపురి నర్సింహా కురుమ సంయుక్త కార్యదర్శిలుగా బెల్లం రాజు కురుమ శ్రీ దొడ్డి నర్సింహా కురుమ బడికే మహిపాల్ కురుమ, ప్రచార కార్యదర్శిలుగా బెల్లం పరమేశ్ కురుమ,మల్గ వేణు కురుమ, కొలుపుల శ్రీశైలం కురుమ,కోశాధికారిగా జూకంటి బీరప్ప కురుమ,సలహాదారులుగా సూర్ణం రాజేశ్వర్ కురుమ చిగుళ్ల శ్రీనివాస్ కురుమ,బండ రాము కురుమ,కార్యవర్గ సభ్యులుగా మోటే పాపయ్య కురుమ,కంది రమేశ్ కురుమ,ఏనుగుల మహేశ్ కురుమ,బండి యాదగిరి కురుమశీతాల జంపయ్య కురుమ,సూర్ణ సాంబరాజు కురుమ,శీతాల యాదగిరి కురుమ,గుంటి అనిల్ కురుమ,సాయిల్ల రవికురుమ, శీతాల నరసింహ కురుమ,వన్నెకాల ఎర్ర అయిలయ్య,శీల శ్రీనివాస్ కురుమ,కొన్నే మహేశ్ కురుమ,బెల్లం మహేశ్ కురుమ,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులకు చేరేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి,బోరంపేట కృష్ణ,సుర్వి మురళి గౌడ్,తవిడ బోయిన గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామపంచాయతీకి ట్రాలీ బహూకరణ..





**శివంపేట,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నా పెద్దవోని శివకుమార్ గౌడ్ దంపతులు గూడూరు గ్రామపంచాయతీకి ట్రాలీ బహుకరించా రు. ప్రముఖ సంఘ సేవకులు,హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రసాద్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అశోక్ గౌడ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ – రమాదేవి దంపతులు సొంత నిధులు రూ.1.50 లక్షలతో తయారు చేయించిన ట్రాక్టర్ ట్రాలీని గూడూరు గ్రామపంచాయతీకి ఆదివారం బహూకరించారు. శివకుమార్ గౌడ్ దంపతులు గ్రామానికి సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి స్వరాజ్యలక్ష్మి,న్యాయవాది శ్రీనివాస్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు..



**ఉప్పల్,ఏప్రిల్ 20 (సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా చిలుకానగర్ బీరప్పగడ్డలోని టీడీపీ కార్యాలయంలో పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జాలశ్రీనివాస్,ఓబయ్య, జంగారెడ్డి నర్సిరెడ్డి రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మల్లికార్జునుడి అష్టమ కల్యాణం

రాజేంద్రనగర్,ఏప్రిల్20(సూర్యరేఖ)పండితుల వేదాలు,ఒగ్గు కళాకారుల మంత్రోచ్చారణల మధ్య అత్తాపూర్ డివిజన్లోని హైదర్ గూడ శ్రీ మల్లికార్జున స్వామి అష్టమ కళ్యాణ మహోత్సవాలు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా ముగిశాయి.గణపతి పూజ,స్వామివారి మహాభిషేకంతో శనివారం మొదలైన ఈ రెండు రోజుల ఉత్సవాలలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.ఒగ్గు కళాకారుల నృత్యాలు,డప్పు వాయిద్యాల మధ్య గంగ తెప్ప బోనాల ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పుర ప్రముఖులు ప్రజాభక్త సమాజం బాధ్యులు బండారు నారాయణ,ఎగ్గే మల్లేశం మొంద్ర నరసింహ నారగూడెం మల్లారెడ్డి రామేశ్వరరావు శేఖర్ రెడ్డి కొమురయ్య,నల్లింగ్ రమేష్,సాబాద విజయ్





సులిగే వెంకటేష్ తో పాటు మైలార్ దేవులపల్లి అత్తాపూర్,రాజేంద్రనగర్ కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి,మొంద్ర సంగీత అర్చన తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవ కమిటీ ప్రతినిధులు క్యాదం నర్సింగరావు కొంగళ్ల ప్రసాద్,నల్లింగ్ రాజు మహేందర్ బీట్యారి శ్రీను తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు. గౌరెల్లి నాగేష్ అన్నదానం చేశారు.

# మల్లీకార్జునుడి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి





## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి


రాజేంద్రనగర్,ఏప్రిల్20(సూర్యరేఖ) మల్లికార్జునుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ హైదర్ గూడ శ్రీ చైతన్య విల్లాస్ ప్రాంతంలో కురుమ సంఘం శ్రీ మల్లికార్జున స్వామి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన దేవాలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శ్రీ మల్లన్న ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ అంగరంగ వైభవంగా నిర్వహించిన కళ్యాణోత్సవ నిర్వహించినందుకు దేవాలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అత్తాపూర్ కార్పొరేటర్ మంద్ర కొమరయ్య కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి బండారి నారాయణ అమర్ రెడ్డి,రావుల భాస్కర్ జగన్ ప్రసాద్ శంకర్



రెడ్డి శ్రీనివాస్ విజయ్ జగన్ స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి మార్గం సుగమం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 20 (సూర్య రేఖ): మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో గత రెండు నెలల క్రితం నిర్మాణం చేపడుతున్న హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణాన్ని అడ్డుకునే లక్ష్యంగా భీమారం పోలీసుస్టేషన్ లో నమోదు చేసిన కేసును చెన్నూర్ కోర్టు విచారణ అనంతరం కొట్టివేసినట్లు సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు ప్రకటించారు. హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణమే లక్ష్యంగా చేసుకొని జఙ్జి తోటలో తాము ఏర్పాటు చేయనున్న 85 ఎకరాల వెంచర్లో 5 ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్రంలో ఎక్కడా కానరాని విధంగా అద్భుతమైన ఆలయ నిర్మాణం చేసి తీరతామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసమే కొంతమంది తమ వెంచర్ పై తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ తమ కష్టమర్లకు న్యాయమైన ప్లాట్లు అమ్మకాలు చేయాలనే తమ సంకల్పమే నేడు తమను నిలబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా తమపై అసత్య ఆరోపణలు ఎదురైనప్పటికీ కస్టమర్లు ఏజెంట్లు నమ్మకం కోల్పోలేదని, వారి నమ్మకమే తమకు బలాన్ని ఇచ్చారని నేడు మమ్మల్ని విజయం దిశగా నడిపించి ఆలయ నిర్మాణం చేపట్టడానికి దోహదం చేసిందన్నారు. కొద్ది రోజుల్లోనే ఆలయ నిర్మాణాన్ని అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పూర్తి చేస్తామని అలాగే డిటిసిపి అనుమతులతో వెంచర్ యొక్క అభివృద్ధి పనులు చేస్తామని



తెలుపుతూ అంతవరకూ ఆలయ నిర్మాణంపై వస్తున్న అపోహలు వీడి హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి తమకు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం..



రాజేంద్రనగర్,ఏప్రిల్20(సూర్యరేఖ) రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ లో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ,యువ మోర్చా డివిజన్ అధ్యక్షులు రాపర్తి రాకేష్ గౌడ్,యాదగిరి పాల్గొన్నారు.

## ఎంఈఓ అంజయ్య పదవీ విరమణను విజయవంతం చేయాలి




అందోల్,ఏప్రిల్20(సూర్యరేఖ) ఎంఈఓ అంజయ్య పదవి విరమణ కార్యక్రమంకు అందోల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బంధు మిత్రులు,యువకులు,శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొనాలని అంజయ్య పిలుపునిచ్చారు.అలాగే వారి మిత్రులు మాట్లాడుతూ..ఎంతో మంది నిరుపేదలకు బడుగు,బలహీన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు.పదవీ విరమణ ఈ నెల 22 వ తేదీన ఉందని,అభిమానులు,పెద్దలు,యువకులు తరలిరావాలని కోరారు.

## స్వార్థ రాజకీయాలు మానుకోండి..



శివంపేట,ఏప్రిల్20(సూర్య లేఖ) : బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అభివృద్ధిపై విమర్శించడం అలవాటుగా మారిందని,ఆ పద్ధతి మంచిది కాదని అభివృద్ధిపై మంచి రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని శివంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి నవీన్ గుప్తా హితవు పలికారు.ఆదివారం నవీన్ గుప్తా స్వగృహంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నేత పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ..మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,స్వార్థ రాజకీయాల కోసం ప్రస్తుతం శివంపేట పెద్ద చెరువు కట్టను మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా ఇప్పుడు మరమ్మతులు చేయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీపై గాని,పార్టీ నాయకులపై గానీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని నవీన్ గుప్తా హెచ్చరించారు.17 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శివంపేట మండలంలో సిసి రోడ్ల నిర్మాణానికి సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు.డబ్బులతో రాజకీయాలు చేసేవారు నిజమైన నాయకులు కాదని,ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని నవీన్ గుప్తా అన్నారు.10 సంవత్సరాలలో శివంపేటలో ఎటువంటి ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని అన్నారు. స్థానికంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేని సమస్యలు కావాలని సృష్టిస్తున్నారని అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమని నవీన్ గుప్తా అన్నారు.పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి ఇదివరకే తీసుకువెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,బిస్సుంద అంజయ్య, కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్యయ్య,షేక్ అలీ,బండారి నాగేష్,వంజరి గౌరీ శంకర్, బలవంత్ రెడ్డి,దావూద్,దానబోయిన కృష్ణ,ఇసారపు రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్..బీఆర్ ఎస్ లోకి వనం శ్రీరామ్ రెడ్డి





**కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యే కాబోతున్నాడు..**

**కార్యకర్తలు మరింత పట్టుదలతో పని చేయాలి..**

**మాజీ మంత్రి కేటీఆర్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 20** సాధ్యం కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన నచ్చక రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ కు చెందిన వనం శ్రీరామ్ రెడ్డి తన అనుచరులు,కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆదివారం నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రులు కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో శ్రీరామ్ రెడ్డి బఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వనం శ్రీరామ్ రెడ్డికి పార్టీ కండువా వేసి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నుంచి పార్టీలో చేరిన వారి ఉత్సాహం చూస్తుంటే తొందర్లోనే రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా కార్తీక్ రెడ్డి గెలవబోతున్నాడని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలను ప్రకటించి ఇంతవరకు ఏ హామీని సక్రమంగా నిర్వర్తించలేదని మండిపడ్డారు.తెలంగాణ ప్రజలకు రక్షణ కవచం గులాబీ జెండాని అని ప్రజలు గుర్తించారని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 కు 25 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా వరంగల్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ నుంచి భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గ అభి వృద్ధే ప్రధాన లక్ష్యమన్నారు.పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని వారి అభ్యున్నతికి వెన్నంటి ఉంటానన్నారు.పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్.వెంకటేష్, అప్పారెడ్డి ముఖేష్,కోలన్ సుభాష్ రెడ్డి,రావుల జంగయ్య,యాదగిరి భాస్కర్ మల్లేష్ ధనుంజయ్, ఏరువ మహేష్ సురేష్,పుప్పాల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి..!

**మండల తహశీల్దార్ సతీష్ కుమార్**



**మందమర్రి,ఏప్రిల్20(సూర్య రేఖ)** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని,మండలంలోని రైతులు,భూ బాధితులు ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ అన్నారు.భూ సమస్యలను ఎటువంటి వివాదాలు లేకుండా తనదైన శైలిలో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాంతియుతంగా సామరస్యంగా పరిష్కరిస్తున్నారు. మందమర్రి మండల తహశీల్దార్ పనగంటి సతీష్ కుమార్ పెరుగుతున్న భూముల ధరలతో వివాదాలు కూడా ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా ఉన్న పల్లెలో భూ సమస్యల వివాదాల శాతం ఎక్కువగా ఉంటోందన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం మందమర్రి మండలంలో సాఫీగా కొనసాగుతోందన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ,పోలీస్,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి రికార్డుల ఆధారంగా భూ బాధితులకు అండగా నిలుస్తున్నారు.శుక్రవారం మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మందపద్మకు సంబంధించిన తన భూమిలో హద్దులు నిర్ణయించాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా శుక్రవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి,సర్వేయర్, పోలీసు సిబ్బందితో కలిసి శుక్రవారం తహశీల్దార్ సతీష్ సర్వే చేసి హద్దులు నిర్ణయించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించిన బాధిత ఫిర్యాదు దారులు చేసే దరఖాస్తు ఆధారంగా 15 రోజుల్లో సమస్య పరిష్కరిస్తున్నట్లు తహశీల్దార్ సతీష్ తెలిపారు. ఇప్పటి వరకు మండలలో భూ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని పలు గ్రామాల నుండి స్వీకరించిన 6 దరఖాస్తులను పరిశీలించి సరిహద్దు వివాదాలు,భూ ఆక్రమణలు,ఆన్లైన్లో పేర్లు, వారసత్వంగా వచ్చే భూ పంపకాలు లాంటివి పరిష్కరించామని తెలిపారు.భూ సమస్యలపై దాడులకు పాల్పడి కేసుల పాలు కావద్దని,పంతాలకు పోయి బంధాలను దూరం చేసుకోవద్దని,సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

## బీ1 పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వివేక్

**ప్రజల సౌకర్యార్థం క్యాంప్ కార్యాలయం ఏర్పాటు**

**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్**





**మందమర్రి,ఏప్రిల్20(సూర్య రేఖ)** ఉన్నత రాజకీయ విధానాలను ప్రజల మధ్యకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని సీఈఆర్ క్లబ్ సమీపంలో గల బి1 క్వార్టర్ లో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం జరిగిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సంప్రదాయబద్ధంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆదివారం పట్టణంలోని బీ1 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి పథకానికి,సీఎం రిలీఫ్ ఫండ్,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఉపయోగ పడుతుందన్నారు.పట్టణం అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. పట్టణ,మండల ప్రజలు క్యాంప్ కార్యాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,మహిళా నాయకు రాళ్ళు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భగవాన్ పరశురాం జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 20** శ్రీ భగవాన్ పరశురాం జయంతిని పురస్కరించుకొని శ్రీ భగవాన్ పరుశురాం భక్త మండల్ ఆధ్వర్యంలో ఆదివారం రాంబాగ్ లోని దేవాలయంలో జయంతోత్సవ వాల్ పోస్టర్, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈనెల 29వ తేదీన శ్రీ భగవాన్ పరుశురాం జయంతి సందర్భంగా వీటిని ఆవిష్కరించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుదర్శన్ ప్రసాద్ తివారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం భగవాన్ శ్రీ పరశురాం భక్త మండల్ ఆధ్వర్యంలో జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సంవత్సరం 29వ తేదీన జయంతి కార్యక్రమంతో పాటు శోభాయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం నాలుగు గంటలకు కాల హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ శోభాయాత్ర అత్తాపూర్ లోని పురవీధుల గుండా రాంబాగ్ దేవాలయం వరకు కొనసాగనుందన్నారు. శోభాయాత్ర అనంతరం రాంబాగ్ వద్ద ప్రముఖులకు స్వామివారి దర్శనం,ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పూజా కార్యక్రమాలతో పాటు శోభాయాత్రకు భక్తుల పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భక్త మండల్ సభ్యులు అశోక్ శర్మ,శశికాంత్ శర్మ, శోభ పాండే,పార్వతీ శర్మ,నవనీత్ వ్యాస్,గోవింద ఓజా,తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య పెత్తనం వల్ల రాయికోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే అవకాశం



**అందోల్,ఏప్రిల్20(సూర్యరేఖ)** రాయికోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను పట్టించుకోని పెద్ద లీడర్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య ఆడింది ఆట పాడింది పాట అతను చెప్పిన వాళ్ళకి పనులు చెప్పింది వేదం అతనికి మంచిగా వున్నా వాళ్లకు పెత్తనం ఇస్తూ కార్యకరలకు పట్టించుకోకుండా గ్రామాలలో గొడవలు పెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వర్గ రాజకీయాలను తయారు చేస్తూ ఇచ్చిన వారికే పనులు ఇస్తూ జిల్లా గ్రంథాలయం చూసుకోవాల్సిన చైర్మన్ రాయికోడ్ మండలంలో ప్రతి విషయంలో ఆయన కీలు రోలు ఉంటుందని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు.రాయికోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేకుండా కావడానికి ముఖ్య కారణం అంజయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రంథాలయ చైర్మన్ వాళ్ల తమ్ముడు విఠల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరిగా స్పందించడం లేదని పెద్ద ఎత్తున స్థానిక పార్టీ కేడర్ మండిపడుతుంది.దీంతో రోజురోజుకు పార్టీ కేడర్‌కు నమ్మకం సన్నగిల్లుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదంతా జరగడానికి మాత్రం ముఖ్య కారకుడు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అని అందరూ అనుకుంటున్నారు.ఏ పని వచ్చినా..అతని బినామీ అన్నా లేదా వాళ్ల తమ్ముడు విట్టల్ మొత్తం రాయికోడ్ మండలం పనులు వాళ్లు చేసుకోవటంతో కార్యకర్తలు మండిపడుతున్నారు.ఇక మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటాడని, మండలంలో ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో చాలా గ్రామాలలో డిపాజిట్లు గల్లంతు అయ్యే అవకాశం ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు.కావున వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేకంగా రాయికోడ్ మండలంపై శ్రద్ద తీసుకోని అంజయ్య ను కట్టడి చేసి గ్రూపు రాజకీయాలు లేకుండా అందర్నీ ఎకతాటిపైకి తెచ్చి యువకులకు మంచి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.

# ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయి

**కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలి..**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 20** ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయని..అందరూ సిద్ధంగా ఉండాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పిసబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున పలు పార్టీల నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. అవకాశం ఇవ్వడంతో తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయింది.సీఎం రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్..6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదు.బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తి క్షీణించింది.ఎన్టీఎల్ పరిధిలో నిర్మాణాలున్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదు.గత ఎన్నికల్లో ఓటమి భారాస కంటే ప్రజలకే ఎక్కువ నష్టం.కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే" అని కేటీఆర్ అన్నారు. రాష్టానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉందని కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీన వరంగల్‌కు తరలిరావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.పదేండ్ల పాటు సంక్షేమాన్ని అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు.మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా..మన నాయకుడు కేసీఆర్.ఈ రికార్డును ఎవరూ చెరపలేరు.కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం.రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు.ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది. రైతులకు పేదలకు, విద్యార్థులకు,మహిళలకు లాభమైతదని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు.బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదని, ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం.. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే..మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది..నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు.మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి.మత పిచ్చి అనేది మంచిది కాదు.సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు.హిందువులు ప్రమాదంలో ఉన్నారట.



2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు.రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు.మంచి పనులు చేసి ఓట్లు అడగాలి.హిందు,ముస్లిం,పాకిస్తాన్,జై శ్రీరాం మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు



**మహబూబాబాద్ :** బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు పెట్టింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించే సన్నాహాక ప్రక్రియలో భాగంగా నేతల మధ్య ఐక్యత లోపించడంతో వివాదం రాజుకుంది. ఇంతకు ఆ నేతలేవరంటే.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు. రజతోత్సవ సభ జిల్లా సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. సమన్వయ కర్తగా సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులను అందరిని కలుపుకొని పోవాలని ఈ సందర్భంగా సూచించారు. నేతల్లో సఖ్యత కుదరడం లేదని.. కనీసం తనకు ఫోన్ కూడా చేయలేదని ఎమ్మెల్సీ రవీందర్ రావు ఆరోపించారు. అందరినీ ఒకే తాటిపై నడిపించే సమర్థ నాయకత్వం కొరవడిందని ఆరోపణలు చేశారు.


## ఆర్టీసీ బస్సు బోల్తా, 35 మందికి గాయాలు



**సూర్యాపేట జిల్లా:** చింతలపాలెంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో 35 మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్ విరిగింది. దీంతో అదుపు తప్పి బస్సు బోల్తా కొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 65 మంది ప్రయాణికులు ఉన్నారు. కోదాడ నుంచి చింతలపాలెం మండలం నక్కగూడెం వెళ్తుండగా జిల్లేడు గుంట బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది.

## అటవీ ప్రాంతంలో మరో జింక మృతి..

## మొండెం మాయం, ఘటనా స్థలం వద్ద తల



**బిజినేపల్లి :** మండలంలోని సాయిన్‌పల్లి గ్రామ శివారు సమీపంలోని గంగారం బీట్ పరిధిలో ఉన్న టేకుల కుంట వద్ద అటవీ ప్రాంతంలో ఆదివారం మరో జింక మృత్యువాత పడింది . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుంట సమీపంలో నిర్మించిన చెక్‌డాం వద్ద జింక తల మాత్రమే ఉండగా మొండెం కనిపించడం లేదు. జింక కుక్కల దాడిలో మృత్యువాత పడిందా, మరి ఇంకేమైనా జరిగి ఉంటుందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నెల రోజుల క్రితం మండల పరిధిలోని వట్టెం గ్రామంలోకి జింక రావడంతో గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి జింకను అప్పజెప్పారు. వారం రోజుల క్రితం కీమ్యాతండా సమీపంలో మరో జింక కుక్కల దాడిలో మృతిచెందగా ఆ జింక మృతదేహాన్ని ఖననం చేయకుండా అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతంలోని బార్డర్ కాలువలో నిర్లక్ష్యంగా పడేశారు. మరో జింకపై కుక్కలు వెంటపడి దాడి చేస్తుండగా గమనించిన స్థానికులు కుక్కల దాడి నుంచి జింకను రక్షించారు. గంగారం అటవీ శాఖ పరిధిలో అడవి జంతువులపై జరుగుతున్న ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. జంతువులకు రక్షణ కల్పించి మృత్యువాత పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## రజతోత్స సభ ప్రాంగణాన్ని పరిశీలించిన

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి




**మునుగోడు :** బీఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో జరుగనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలన్నారు. ఊరు, వాడ దండులా కదిలి సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్‌లో వెన్నులో వణుకుపుట్టాలన్నారు.

# గురుకులాలకు ఏడు నెలలుగా బకాయిలు

**కోదాడ :** బడుగు, బలహీన విద్యార్థులకు విద్యను దగ్గర చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, సాధారణ గురుకులాలు ఏర్పాటుచేసింది. ఫలితంగా పేద విద్యార్థులు గురువుల వద్ద ఉంటూ, సహజ వాతావరణంలో జీవిస్తూ, విద్యాభ్యాసం తో పాటు తోటి విద్యార్థులతో స్నేహభావం, వ్యక్తిగత నైపుణ్యం, జ్ఞానంతో పాటు నైతిక విలువలు అలవర్చుకొని జీవితంలో రాణిస్తారనేది ప్రభుత్వ తలంపు. ఈ క్రమంలో కొన్నిచోట్ల సొంత భవనాల్లో, మరికొన్ని చోట్ల అద్దె భవనాలలో విద్యను అందిస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 82 గురుకులాలు ఉంటే వాటిలో 55 భవనాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నా యి. గత ఏడు నెలలుగా వాటికి సుమారు రూ.13.47 కోట్ల అద్దె సొసైటీ వారు చెల్లించకపోవటంతో భవన యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి సమస్య వచ్చినా భవన యజమానులు పట్టించుకోవటంలేదు. దీంతో మౌలిక సదుపాయాల లేమితో విద్యార్థులు ఇబ్బంది లు పడుతున్నారు. అంతేగాక 82 గురుకులాల్లో పనిచేస్తున్న 3,280మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి, గత నెల జీతం రూ.26.24 కోట్లు నేటికి అందకపోవడంతో వారికి ఇబ్బందులు తప్పడంలేదనేది సమాచారం. గత ఏడు, ఎనిమిది నెలలుగా, నెలనెలా జీతాలు సక్రమంగా అందక ఉపాధ్యాయులు సైతం ఇబ్బందులుపడుతున్నట్లు సమాచారం. ఈ విద్యాసంవత్సరం పూర్తి అయ్యే నాటికి గురుకులాల అద్దెలు, వాటిలో పనిచేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ జీతాలు ఇచ్చి, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే లోపు సొంత భవనాలు నిర్మించాలని, నెలనెలా జీతాలు ఇచ్చి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని ఉపాధ్యాయులు సొసైటీ నిర్వాహకులను కోరుతున్నారు.

**సగానికిపైగా అద్దె వాటిలోనే..**

ఉమ్మడి జిల్లాలో ఎస్సీ గురుకులాలు 18 ఉన్నాయి. వాటిలో ఎనిమిది అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. బీసీ 26 ఉండగా, 26 అద్దె భవనాల్లో, ఎస్టీ గురుకులాల 20 ఉండగా, వాటిలో 5 అద్దె భవనాల్లో, మైనార్టీ 16ఉండగా వాటిలో 11 అద్దె భవనాలలో నడుస్తున్నాయి. సాధారాణ గురుకులాలు రెండు ఉండగా, రెండింటికీ సొంతభవనాలు ఉన్నాయి. మొత్తంగా 82 గురుకులాలు ఉండగా, వాటిలో 55 గురుకులాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి. ఒక్కో భవనం అద్దె సగటున



రూ.3.50 లక్షలు ఉన్నట్లు సమాచారం. ఆ చొప్పున 55 గురుకులాలకు చెల్లించాల్సిన అద్దె నెలకు రూ.1.92 కోట్లు. ఏడు నెలలుగా బకాయి మొత్తం రూ.13.47 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. మైనార్టీ గురుకులాలకు 11 నెలలుగా అద్దె చెల్లించడం లేదు. అంటే మైనార్టీ గురుకులాలకు మరో నాలుగు నెలల అద్దె రూ.14లక్షలు ఇవ్వాల్సి ఉంది. విద్యాసంవత్సరం పూర్తవుతున్నా అద్దెలు అందకపోవటంపై భవన యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈఎంఐలు ఎక్కడ నుంచి తెచ్చి కట్టాలని వారంటున్నారు. కోట్లు పెట్టి భవనాలు నిర్మిస్తే, ప్రభుత్వం నెలవారీగా అద్దెలు చెల్లించకపోవటంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా బకాయిలు ఇచ్చి, నెలనెలా అద్దెలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**అందని రూ.26 కోట్ల వేతనాలు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 82 గురుకులాల్లో 52,480మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కో గురుకులంలో 32 మంది టీచింగ్, ఎనిమిది మంది నాన్‌టీచింగ్, మొత్తం 40 మంది పనిచేస్తున్నారు. ఆ చొప్పున 82 గురుకులాల్లో 3,280 మంది పనిచేస్తున్నారు. గత నెల వరకు వారికి జీతాలు రూ.26 కోట్లు అందాల్సి ఉంది. ఈ నెల 20 రోజులు గడుస్తున్నా మార్చి నెల జీతం నేటికీ అందకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నుంచి నెలనెలా జీతాలు అందడంలేదని రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తుండటంతో పస్తులతో తాము పనిచేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, సౌకర్యాలు అందాలంటే సిబ్బందికి నెలనెలా జీతం అందేలా, సొసైటీ వారు ప్రణాళిక సిద్ధం చేసుకొని, వచ్చే విద్య సంవత్సరంలోనైనా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు కోరుతున్నారు.

**2008 డీఎస్సీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకూ అందని వేతనాలు**

2008 డీఎస్సీ కాంట్రాక్ట్ ఎస్జీటీలుగా నియమితులైన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 157 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం గత ఫిబ్రవరి 15న కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించింది. వీరికి రూ.31వేల గౌరవ వేతనం ఇవ్వాల్సి ఉండగా, ఉద్యోగంలో చేరి రెండునెలలైనా వేతనాలు ఇంకా అందలేదు. ఉద్యోగంలో చేరక ముందు ప్రైవేట్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్లదీస్తుండగా, రెండు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఉద్యోగంలో చేరామని వారు సంబరపడ్డారు. అయితే ఉద్యోగంలోకి చేరాక వేతనాలు అందకపోవడంతో వారి సంతోషం ఆవిరైంది. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుని వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.

# చాన్నాళ్ల తర్వాత పోస్ట్ పెట్టిన మహేశ్



హీరో మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. కొన్నిరోజుల క్రితం ఒడిశాలో షూటింగ్ పూర్తి చేసుకుని వచ్చాడు. ఆ వెంటనే తన కుటుంబంతో కలిసి ఇటలీ ట్రిప్ వేశాడు. తాజాగా తిరిగి హైదరాబాద్ వచ్చేశాడు. ఈ క్రమంలోనే తల్లి గురించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. మహేశ్ బాబుకు తల్లి ఇందిరా దేవి అంటే ఎంతిష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ 2022లో ఆమె చనిపోవడం మాత్రం మహేశ్ కి తీరనిలోటు అని చెప్పొచ్చు. తర్వాత సందర్భం వచ్చిన ప్రతిసారి ఆమెని గుర్తుచేసుకుంటూ ఉంటాడు. తాజాగా ఆదివారం (ఏప్రిల్ 20) ఆమె పుట్టినరోజు సందర్భంగా మహేశ్ బాబు లవ్లీ పోస్ట్ పెట్టాడు. మాటల్లో చెప్పలేనంతగా నిన్ను మిస్ అవుతున్నా అమ్మ.. హ్యాపీ బర్త్ డే అని అమ్మతో కలిసి ఉన్న ఓ ఫొటోని మహేశ్ బాబు పోస్ట్ చేశాడు. దీనికి అతడి అభిమానులు తెగ కామెంట్స్ పెడుతున్నారు. తల్లినే కాదు కుటుంబానికి మహేశ్ చాలా ప్రాధాన్యమిస్తాడు. అయితే షూటింగ్ లో ఉంటాడు. లేదంటే ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడిపుతూ కనిపిస్తుంటాడు. అందుకే ఏడాదిలో రెండు మూడు సార్లు కూతురు సితార కొడుకు గౌతమ్, భార్య నమ్రతతో కలిసి మహేశ్ ట్రిప్స్ కి వెళ్తూనే ఉంటాడు. ఇక రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న సినిమా విషయానికొస్తే.. ?అడవుల బ్యాక్ డ్రాప్ లో జరిగే అడ్వెంచరస్ కథతో దీన్ని తీస్తున్నారు. మహేశ్ తోపాటు ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మే 31న గానీ లేదా అంతకుముందే మూవీ గురించి అనౌన్స్ మెంట్ ఉండొచ్చని తెలుస్తోంది.



# ఉపేంద్ర పోషించిన అలాంటి పాత్ర చేయాలని ఉంది

సంపూర్ణేశ్‌బాబు  సంజోశ్ అన్నదమ్ములుగా నటించిన సినిమా 'సోదరా'  ఆర్తి, ప్రాచి బన్సాల్ హీరోయిన్లు. మన్మోహన్ మేనంపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సంపూర్ణేశ్ బాబు, సంజోశ్ తాజాగా మీడియాతో మాట్లాడారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. "అన్నదమ్ముల అనుబంధాన్ని వెండితెరపై ఆవిష్కరించే చిత్రమిది. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. అన్నగా బాధ్యత కలిగిన పాత్రలో నటించాను. నా వ్యక్తిగత జీవితానికి ఈ సినిమా ఎంతో దగ్గరగా ఉంటుంది. ఈ పాత్రలో యాక్ట్ చేయడానికి మొదట కాస్తా ఇబ్బందిపడ్డా. పాత్రలోనే జీవించాలనే కారణంతో ఈ సినిమా పూర్తయ్యే వరకూ ఇతర ప్రాజెక్ట్‌లు చేయలేదు. వినోదంతోపాటు అన్ని రకాల భావోద్వేగాలతో సాగే చిత్రమిది. 'హృదయ కాలేయం'లో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. 'హృదయ కాలేయం' లాంటి సినిమాలు ఎందుకు చేయడం లేదని చాలా మంది అడుగుతున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నచ్చలేదు. ఈ చిత్రాన్ని మించిన కామెడీ కథ దొరికితే చేస్తా. 'ఏ'లో ఉపేంద్ర పోషించిన లాంటి పాత్ర చేయాలని ఉంది" అని తెలిపారు. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని సంజోశ్ తెలిపారు. ఇలాంటి మంచి కథలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు.



# 'సూర్యాపేట్ జంక్షన్'రిలీజ్ డేట్ ఫిక్స్

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా  అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ...ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు డిజిటిల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్" సాంగ్ తో పాటు టీజర్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తారని ఆశిస్తున్నాను." అని అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న ఆంధ్రా, తెలంగాణాలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ లో విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్ గారికి, రాంమోహన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సూర్యాపేట్ జంక్షన్ సినిమాని థియేటర్ లలో ప్రతి ఒక్కరూ చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.



# నేను కమెడియన్ కాదు.. ఆ సినిమా చేసి తప్పు సిగరెట్లు అందుకే మానేశా!

ప్రియదర్శి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తొమ్మిదేళ్లలోనే తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. మొదట్లో హీరో స్నేహితుడిగా చిన్నచిన్న పాత్రలు చేసుకుంటూ పోయిన అతడు ప్రస్తుతం కథానాయకుడిగా సినిమాలు చేస్తున్నాడు. కోర్ట్‌తో సంచలన విజయాన్ని సాధించిన ప్రియదర్శి సారంగపాణి జాతకంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 25న విడుదల కానుంది.

**ఎంజాయ్ చేస్తున్నానంతే..**

ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రియదర్శి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ప్రియదర్శి మాట్లాడుతూ.. నా తొమ్మిదేళ్ల ప్రయాణాన్ని చూసి నేను పూర్తిగా సంతృప్తి చెందలేదు. ఇంకా కూడా ఏదో చేయాలన్న తపన ఉంది. కాకపోతే ఈ జర్నీని ఎంజాయ్ చేస్తున్నాను. ఏమవ్వాలో తెలియదు కానీ ఎలా ఉండకూడదో మాత్రం బాగా తెలుసు.

**నేను కమెడియన్ కాదు**

అయితే నన్ను నేను కమెడియన్ అనుకోలేను. ఎందుకంటే సత్య, వెన్నెల కిశోర్‌లా కామెడీ చేయలేను. ఆ విషయం నాకు తెలుసు. నేను కమెడియన్ అవుతానని ఇండస్ట్రీలోకి రాలేదు. కోట శ్రీనివాసరావు, ప్రకాశ్‌రాజ్‌లను చూసి వీళ్లలా యాక్టింగ్ చేయాలనుకువాడిని. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను తీసుకున్న మంచి నిర్ణయం కోర్ట్ సినిమా ఒప్పుకోవడమే! మిఠాయి సినిమా  చేయడం చెత్త నిర్ణయంగా భావిస్తాను.

**పొరపాట్ల నుంచే నేర్చుకోగలం**

ఎందుకంటే ఈ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. అటు దర్శకుడు కూడా పూర్తిగా మనసు పెట్టి తీయలేదు. సినిమాలు ఎలాంటివి చేయాలి? ఎలాంటివి చేయకూడదు? అన్న విషయం నేర్పించింది మిఠాయి సినిమానే.. ఇలాంటి పొరపాట్లు చేయడం వల్ల ఎంతో నేర్చుకోగలం. ఉదాహరణకు గతంలో నేను చాలా సిగరెట్లు తాగేవాడిని. దానివల్ల వచ్చే ఇబ్బందులు తెలుసుకున్నాను కాబట్టే మానేశాను అని ప్రియదర్శి చెప్పుకొచ్చాడు.

**సినిమా**

ప్రియదర్శి.. 2016లో వచ్చిన టెర్రర్ సినిమాతో వెండితెరపై రంగప్రవేశం చేశాడు. తొమ్మిదేళ్ల ప్రయాణంలో 50కు పైగా సినిమాలు చేశాడు. కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా తన ప్రయాణం కొనసాగిస్తున్నాడు. పెళ్లిచూపులు, బలగం, మల్లేశం, 35:చిన్న కథ కాదు, మంగళవారం, కోర్ట్ వంటి పలు హిట్ చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు.




# అభిమాన స్టార్ నుంచి గిఫ్ట్ పొందిన మోహన్‌లాల్

తాను ఎంతగానో అభిమానించే వ్యక్తి, ఫుట్‌బాల్ క్రీడాకారుడు, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి నుంచి ప్రత్యేక కానుక పొందారు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ మెస్సీ నుంచి అందుకున్న కానుకను చూపిస్తూ ఎక్స్ వేదికగా ఆయన తాజాగా పోస్ట్ పెట్టారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిందని ఆయన పేర్కొన్నారు. "జీవితంలోని కొన్ని క్షణాలు మాటల్లో చెప్పలేనివిగా అనిపిస్తాయి. అవి జీవితాంతం మనతోనే ఉంటాయి. అలాంటి మధుర క్షణాలనే ఈరోజు నేను ఆస్వాదిస్తున్నా. గిఫ్ట్ బాక్స్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం చేసి ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఒక్కసారిగా ఆశ్చర్యంతో నిండిపోయింది. అంతేకాదు, ఆ జెర్సీపై ఆయన స్వయంగా నా పేరు రాసి పంపారు. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతగానో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది చాలా ప్రత్యేకమనే చెప్పాలి. నా ఆప్త మిత్రులు రాజీవ్, రాజేశ్ లేకుండా ఇలాంటి అద్భుతమైన క్షణాలను నేను పొందేవాడిని కాదు. కాబట్టి వారిద్దరికీ ధన్యవాదాలు" అని మోహన్‌లాల్ తెలిపారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే.. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన 'ఎల్ 2: ఎంపురాన్' గత నెలాఖరులో విడుదలైంది. స్టీఫెన్ గట్టుపల్లి పాత్రలో మోహన్‌లాల్ యాక్టింగ్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆయన 'తుడరుమ్' కోసం వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,